ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Gram: "BHOOMI"
Phone: Editorial—72227
Office: Three Lines—72226

Regd. No. H/SD-6: ఉదయం •

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గో రా శా స్త్రి

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1974 జనవరి 1 నుంచి
క్యాబినెట్ 240 చెం. మీ. వరకు 1 చెం. మీ. [illegible]
కంట్రాక్టు 260 చెం. మీ. 12 శాతం [illegible]
కంపెనీ టెండర్లు, కోర్టు నోటీసులు [illegible]
కంపెనీ అత్యవసరావసరాలు చెం. మీ. [illegible]
ప్యానల్స్, క్యాబినెట్ [illegible]
కంట్రాక్టు 160 ప్యానల్స్ 12 శాతం [illegible]
(సర్చార్జి 20% అదనం)
వివరాలకు: అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్

ఎక్కువ వెచ్చదనానికి నాణ్యమైన
దుప్పట్లు
షాల్స్
బూల్ చంద్ అండ్ కంపెనీ
అబిడ్స్ రోడ్, హైదరాబాద్, ఫోన్: 86238.
(Khan & Sons)

113336

సంపుటి : 15 సంచిక 109 • సికిందరాబాద్ 20—1—1975 సోమవారం 4 పేజీలు : 18 పైసలు

సమ్మె విరమణకు రేపు కార్మికుల నిర్ణయం

అమెరికా-రష్యా మధ్య సంబంధాలకు విఘాతం

ఇజ్వెస్తియా పత్రికలో వివరణ

మాస్కో, జనవరి 19 (రాయిటర్)

సోవియెట్ యూనియన్‌తో ఆర్థిక సంబంధాలను ఏర్పరచుకొనడంలో అమెరికా రాజకీయ వరతలను విధించడంవల్ల రెండు దేశాల సంబంధాల విషయంలో నష్టం కలిగినదని ఇజ్వెస్తియా పత్రిక వ్యాఖ్యానించింది.

నేటి నుండి భారత - పోలెండ్ ఉమ్మడి కమిషన్ సమావేశాలు

న్యూఢిల్లీ, జనవరి 19 (పి.టి.ఐ)

భారత - పోలెండ్ ఉమ్మడి కమిషన్ సమావేశాలు రేపటినుండి నాలుగు రోజులు ఇక్కడ జరుగుతాయి. భారత - పోలెండ్ మధ్య ఆర్థిక సంబంధాల అభివృద్ధిలో సాధించిన పురోగతిపై ఈ సమావేశాలలో సమీక్షిస్తారు.

భారత దేశంలో ఎక్కువ వాణిజ్య సంబంధాలున్న తూర్పు యూరప్ దేశాలలో పోలెండ్ రెండవ స్థానం ఆక్రమిస్తున్నది పారిశ్రామికరంగంలో ముఖ్యంగా కొత్త పోకడగమనం అభివృద్ధిలోకి వస్తున్నట్లు గమనించారు. ఇప్పటికిన్నీ గమనించిన అధునిక, యాంత్రిక పద్ధతులను ప్రవేశపెట్టడంలోను పోలెండ్ భారత దేశానికి తోడ్పడుతున్నది

ఉమ్మడి కమిషన్ సమావేశాలలో పాల్గొనే పోలెండ్ ప్రతినిధివర్గానికి ఉప ప్రధాని జాన్ మిచెనా నాయకత్వం వహిస్తారు. భారత ప్రతినిధివర్గానికి కేంద్ర పరిశ్రమలు, పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ టి ఎ పాయ్ నాయకత్వం వహిస్తారు

తాత్కాలిక సహాయం సమస్యపై అంగీకారం

న్యూఢిల్లీ, జనవరి 19 (పిటిఐ)

గత నాలుగు రోజులుగా సాగుతున్న సమ్మెను రేపు విరమించడం జరగగలదని రేపు కార్మికుల సంఘ నాయకుడొకరు నేడు అర్ధరాత్రి ఇక్కడ ప్రకటించారు.

అంగీకారానికి తుదిరూపు కల్పించేందుకై రవాణాశాఖ మంత్రితో రేపు కార్మికుల సంఘ నాయకులు చర్చలు జరుపుతూనే ఉన్నట్టు రాత్రి పన్నెండున్నరకు అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది

అనుకొన్నంత సాఫీగా చర్చలుసాగడం లేదనీ ఏదో పేచీ వచ్చిందనీ అంతకు ముందు అందిన వార్తలు పేర్కొన్నాయి

రేపు కార్మికుల సంఘ నాయకుల అర్థనపై అంగీకారం తెలుపుతూ ఆదేశాలు జారీ చేసినదని ప్రభుత్వం వచ్చినట్టు పత్రికా సంఘ నాయకులు తమ పరిశీలనకు తెలుపుతూ వరో ముసాయిదాను ప్రభుత్వానికి అందజేశారు

ఈ రెండు ముసాయిదాల పాతిపదికపై పరిష్కారానికై నేడు సుదీర్ఘంగా ఈ చర్చలు జరుగుతున్నాయి

నేటి ప్రధానం రెండు గంటలపేపు చర్చలు జరిగినవి. మధ్యాహ్నం 3.30 నుండి తిరిగి చర్చలు కొనసాగుతున్నాయి.

చర్చలు సామరస్య పూర్వక వాతావరణంలో జరుగుతున్నాయని, "పరిష్కారం తుదుర్చుకోవాలని పరస్పర పక్షాలు ఆశతో వున్నాయనీ రవాణా శాఖ మంత్రి శ్రీ తిపాఠి విలేకరులతో అన్నారు.

నేడు మధ్యాహ్న చర్చలలోనే అంగీకారానికి రాగలమని మంత్రి, కొయంబాత్ జిల్లా పరిష్కారం తుదిరూపులదని రేపు కార్మికుల సంఘ నాయకుడు శ్రీ కుమారస్వామి చదవడం సమావేశానంతరం ప్రకటించారు.

రైతులకు సమాజంలో ఆదరణ లభించాలని జగజీవన్ రామ్ సూచన

న్యూఢిల్లీ, జనవరి 19 (పిటిఐ)

పరిశ్రమలను జాతీయంచేసి వాటి నిర్వహణ కార్యక్రమాన్ని ప్రభుత్వాధికారులు అధీనంలో వుంచడం ప్రయోజనకారి కాజాలదనీ, వృత్తిపరిజ్ఞానంలేని కార్మికులుతమ శ్రమ ద్వారా తమకే ప్రయోజనం తమకు లభిస్తున్నదని విశ్వసించే పరిస్థితి ఏర్పడాలనీ కేంద్ర ఆహార మంత్రి శ్రీ జగజీవన్ రామ్ అన్నారు.

ఇక్కడికి సమీపంలోని షాపూర్ గర్ గ్రామంలో డిల్లీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నిర్వహిస్తున్న నరోరా మాదిరి శిక్షణ శిబిరంలో శ్రీ జగజీవన్‌రామ్ ప్రసంగిస్తూ పైవిషయం చెప్పారు

భూసంస్కరణలను గురించి ఆయన మాట్లాడుతూ రైతులు కాని వారి అధీనంలో భూములున్నాయనీ, వ్యవసాయ భూములన్నీ పొందుపర్చి పాగు చేసే రైతులు అధీనంలోనికి వచ్చేవరకూ భూ సంస్కరణలు పూర్తి అయినట్టు కాదనీ అన్నారు.

మన జీవనలో మార్పురావాలి రైతులకు సమాజంలో గౌరవం పెరగాలి అన్నారాయన.

ఉన్నతికారకుడై పరిశ్రమతిపేదకాడు అతికష్టపడగా వచ్చిన పొందుతున్నదాకూడా లేకపోవడం శోచనీయమని ఆయన అన్నారు

పంజాబ్, హర్యానా, తదితర కొన్ని రాష్ట్రాలలోపలే వ్యవసాయానికి పరిమితి గా వ్యవసాయం లభించే రోజులు వస్తున్నాయని ఆయన అన్నారు.

దేశంలోని ఆహార పరిస్థితిని గురించి ఎవ్వరూ ఆందోళన చెందవక్కరలేదనీ ప్రజలనలో కావలసినన్ని ఆహారధాన్యాలు దేశంలో లభ్యం అవుతున్నాయని ఆయన అన్నారు

గోధుమ సేకరణకు కాంగ్రెస్ కార్యకర్తలు తోడ్పడాలని ఆయన కోరారు.

మావోకు చైనా సైన్యాధిపత్యం

రాజ్యాధినేత పదవిని రద్దు చేస్తూ రాజ్యాంగ సవరణ

పెకింగ్, జనవరి 19 (ఎంఎఫ్)

చైనీస్ పార్లమెంటు ఈనెల 17నమోదించిన నూతన రాజ్యాంగం ప్రకారం దేశాధ్యక్షుడి పదవి రద్దయినది

కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన పార్లమెంటు అత్యున్నత ప్రభుత్వాధికార సంస్థగా రాజ్యాంగం పేర్కొన్నది

పార్లమెంటు స్థాయి సంఘం అధ్యక్షుడైన మార్షల్ యూకి అధికారి లాంచరాం నిమిత్తం రాజ్యాధినేతగా వ్యవహరిస్తారు. కాని ఆయనకు అధికారాలేమీ ఉండవు.

కమ్యూనిస్టుపార్టీ చైర్మన్ అయిన మావో దేశ సాయుధబలాల అధినేతగా వ్యవహరిస్తారు. 1954రాజ్యాంగంరాజ్యాధినేత స్వాధీనాధిపతిగా ఉంటూ విస్తారపూర్వాధికారాధినేతలే హోదాలిస్తూన్న తరుణపు కాలంలో పదవీచ్యుతులవారు

సూపర్ థర్మల్ కేంద్రాల నిర్మాణానికి కేంద్ర సహాయం లభించే అవకాశం

కొత్తగూడెం విద్యుదుత్పాదక కేంద్రం ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి అశాభావం

పాల్వంచ, జనవరి 19 (హెస)

రాష్ట్ర ప్రభుత్వం కొత్తగూడెం, రామగుండంలవద్ద నిర్మించదలచిన సూపర్ థర్మల్ విద్యుత్కేంద్రాలకు కేంద్రప్రభుత్వం నుండి తగిన ఆర్థిక సహాయం లభించగలదనే ఆశాభావాన్ని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు వ్యక్తం చేశారు.

ఈసూపర్ థర్మల్ పవర్ కేంద్రాలలో ఒక్కొక్క దానిలో 1050 మెగావాట్ల విద్యుత్శక్తి ఉత్పత్తి అవుతుంది.

110 మెగావాట్ల విద్యుదుత్పత్తి చేయగల కొత్తగూడెం థర్మల్ కేంద్రం 5వ యూనిటుకు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంలో మాటాడుతూ ముఖ్యమంత్రి తొగ్గు పుష్కలంగా లభించే కొత్తగూడెం ప్రాంతంలో ఈ విద్యుత్కేంద్రాల నిర్మాణం వలన రాష్ట్రంలో సమృద్ధిగా విద్యుత్శక్తి లభించి పరిశ్రమలు స్వేచ్ఛగా సాయ రంగం అవసరాలు తీరగలవని అన్నారు

ఈ సభకు విద్యుత్శాఖ మంత్రి శ్రీ జి రాజారామ్ అధ్యక్షత వహించారు

మూడవ దశలో 61 కోట్ల వ్యయంతో స్థాపించబడిన ఈ కేంద్రంలో ఒకయూనిట్ 60 మెగావాట్లు రెండవ యూనిట్ 75 మెగావాట్లు విద్యుత్‌ను ఉత్పత్తిచేస్తున్నాయి వీటివలన రాష్ట్రంలో విద్యుదుత్పాదన 880 మెగావాట్లకు పెరిగింది 1968లో ఈ ఉత్పాదక కేంద్ర నిర్మాణం ఆరంభమైంది 1974లో ఉత్పాదన ప్రారంభించవలసి వున్నదని కాని సాంకేతిక అవరోధాల వలన ఆలస్యమైంది

సభకు అధ్యక్షత వహించిన విద్యుత్ శాఖ మంత్రి శ్రీ జి రాజారామ్ మాటాడుతూ ఈ కేంద్రం వలనదేశపు శంకుస్థాపన జరిగినదని 77-78లోపల నిర్మాణం పూర్తి అవుతుందని అన్నారు.

మిగిలిన రాష్ట్రాలలో పోల్చితూచే తన రాష్ట్రంలో విద్యుదుత్పాదన 95 శాతం అవుతోందని, విద్యుత్శక్తి ఉత్పత్తిని పరిపూర్ణం చేయడానికి తీసుకున్న చర్యలలో ఒకటి ఈ థర్మల్ కేంద్రమని శ్రీ రాజారామ్ అన్నారు.

రేపు ప్రజాశక్తిలో విద్యుదుత్పాదన అధికం చేయడానికి కొత్తగూడెంలో నిలవదశ నిర్మాణం, ఏజయిబాద్ థర్మల్ కేంద్రం, దిగువ సీలేరు, శ్రీశైలం, నాగార్జునసాగర్ హైడల్ కేంద్రాల నిర్మాణం తలపెట్టామని ఆయన తెలిపారు విజయవంతంగా ఈ కేంద్రనిర్మాణానికి తోడ్పడ్డ ఇంజనీరింగ్ విభాగం కార్యకర్తలకు ఒక వేతనం విద్యుత్శక్తి బోర్డు బహుమతిగా అందజేయ నిశ్చయించిందని ఆయన ప్రకటించారు.

విద్యుత్ బోర్డు అధ్యక్షులు శ్రీ వారకాలరావు మాటాడుతూ, గోదావరి లోయలో లభించే బొగ్గు నిక్షేపాలను వినియోగించుకొని థర్మల్ విద్యుత్‌ను తయారు చేసుకోవడం ద్వారా రాష్ట్ర అవసరాలేకాక దక్షిణాది అవసరాలను యీ కేంద్రం తీర్చగలదని అన్నారు

రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి యీ కేంద్ర నిర్మాణంవలన 880 మెగావాట్లకు పెరిగినా జలవిద్యుత్కేంద్రాలలో పరిస్థితి జటిలంగా లేనందున 750 మెగావాట్లు మాత్రమే లభించగలదని ఆయనఅన్నారు

రేపు పండవర్ల ప్రజాశక్తిలో విద్యుదుత్పాదనలో అనుకున్న లక్ష్యాలను సాధించడానికి 415 కోట్ల రూపాయల అవసరమని ఆయన తెలిపారు

ఒక్కొక్కటి 110మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేయగల రెండు యూనిటుగల "బి" స్టేషన్ రెండవదశకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు

విద్యుత్శక్తి పథకాల చీఫ్ ఇంజనీర్ ఎ ఆర్. ఎస్ రావు మాటాడుతూ నిర్మాణం జరగవలసిన రెండు యూనిట్లకు సివిల్ పనులను ప్రారంభించారని 1976సెప్టెంబరు నాటికి మొదటి యూనిట్ పని జరగ ప్రారంభించగలదని రెండవది 1977 మార్చిలో విద్యుత్ ఉత్పత్తిని పారంభిస్తుందని తెలిపారు

ఇంకా సివిల్ వర్క్స్ చీఫ్ ఇంజనీర్ సి. రామచంద్రరావు, విద్యుత్శక్తిబోర్డు కార్యదర్శి కె. ఉమాపతి పాల్గొన్నారు.

ఈజిప్టుకు రష్యన్ ఆయుధాల సరఫరా

కైరో, జనవరి 19 (రాయిటర్)

ఈజిప్టుకు ఆయుధాల సరఫరానుకొంతకాలం తీసివేసి పునః ప్రారంభించినట్టు తెలిపారని ప్రకటన "అహ్రామ్" పత్రిక వెల్లడించింది.

ఈజిప్టు అధ్యక్షుడు సాదత్ కోరిన అత్యంతాధునిక ఆయుధాలను రష్యా సరఫరా చేస్తున్నదని ఆ పత్రిక పేర్కొన్నది.

నగరంలో రేపు విద్యార్థి యువసన్నాహక సమితి సభ్యుల నిదాహారదీక్ష

హైదరాబాద్, జనవరి 19

అనితిని ధరల పెరుగుదలను అరికట్టాలని ఈనెల 21వతేదీన అర్థ్ అకేడమీ ముందు విద్యార్థి యువసన్నాహక సమితి ఆధ్వర్యాన నిరాహారదీక్షలు జరుపనుంటున్నారు.

సర్వజనీయ పక్షం కార్యదర్శి శ్రీ జాకూర్ దాసబంగ్ ఇదివరకు రాష్ట్రానికి వచ్చినప్పుడు శ్రీ ఎన్. సంజీవరెడ్డి కన్వీనర్‌గా నగరంలో ఈ విద్యార్థి యువసన్నాహక సమితి ఏర్పడింది.

సమితి కన్వీనర్ శ్రీ సంజీవరెడ్డి ఒక ప్రకటనలో పెనివరాలను పేర్కొంటూ పిఆర్సీ అమలుకాని వాగ్దానాన్ని ప్రతిబింబించే రీతిలో ప్రసుత ఎన్నికల విధానంలో సంస్కరణలు జరుగుతాయనీ, ప్రసుత విద్యా విధానంలోనూ తీవ్రమార్పులు తీసుకురావాలని డిమాండ్ చేశారు

ఆయ పక్షాల నాయకత్వంలోని ఉద్యమానికి విద్యార్థులు, యువజనులు తమ పూర్ణ మద్దతునివ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆర్.టి.సి. కాలనీలో కుట్టు పని కేంద్రానికి ప్రారంభోత్సవం

హైదరాబాద్, జనవరి 19 (పిటిఐ)

ముషీరాబాద్‌లోని రోడ్డు రవాణా సంస్థ సిబ్బంది కాలనీలో కుట్టు పని కేంద్రానికి మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి శ్రీమతి లక్ష్మీదేవి నేడు ప్రారంభోత్సవం చేశారు

రోడ్డు రవాణా సంస్థ సిబ్బంది మహిళా విభాగం ఈ కుట్టు పని కేంద్రాన్ని నిర్వహిస్తుంది.

త్రీవ భూకంపం వల్ల టిబెట్ సరిహద్దు జిల్లాలో పలువురి దుర్మరణం

అసంఖ్యాకంగా ఇళ్ళు ధ్వంసం

న్యూఢిల్లీ, జనవరి 19 (పిటిఐ)

దేశంలోని ఉత్తర ప్రాంతంలోని పెద్ద రాష్ట్రాలలో నేటి మధ్యాహ్నం తీవ్ర భూకంపం సంభవించింది టిబెట్ సరిహద్దులోని కిన్నార్ జిల్లాలో అసంఖ్యాకంగా ఇళ్ళు ధ్వంసమయినాయి.

ఆ జిల్లాలో లియో అనే చోట అనేక మంది వ్యక్తులు కూలిన ఇళ్ళ శిథిలాల కింద పడిపోయినట్టు ఆకాశవాణి పేర్కొన్నది

లియోలో ప్రజలు నిరాశ్రయులుగా గడపవలసి వుంటుంది

ఆ జిల్లాలోని పూహ్ కాలేజ్, జాంగ్ లలో తీవ్ర నష్టం సంభవించింది

సిమ్లా, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్‌లలో భూమి కంపించింది. పంజాబ్, హర్యానాలలో ఇది మరింత తీవ్రంగా ఉన్నది

ఈ భూకంపానికి కేంద్రం రిక్టర్ ఉత్తరంగా 6.0 కిలోమీటర్ల దూరంగా ఉన్నది నేటి మధ్యాహ్నం 1.31 గంటలకు యీ భూకంపం సంభవించినట్టు యంత్రాలు రికార్డు చేశాయి

పాకిస్తాన్‌లోని లాహోర్, రావల్పిండి, తదితర పట్టణాలలో కూడా భూమికంపించినట్టు పాక్ రేడియో ప్రకటించింది

అరుణాచల్ ప్రదేశ్‌లో బ్రహ్మానందరెడ్డికి ఘనస్వాగతం

షిలాంగ్, జనవరి 19 (పిటిఐ)

రక్షణశాఖ మంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి నేడు అరుణాచల్ ప్రదేశ్ రాజధాని ఇటానగర్‌కు వచ్చిన సందర్భంగా గవర్నర్ స్వాగతం లభించింది. ప్రీవ్ కమిషనర్ గంజన నాయకులు, పదుత్వాధికారులు హెలికాప్టర్ స్థావరం వద్ద ఆయనకు స్వాగతం చెప్పారు.

భారత వాణిజ్య మండలి కువైట్ సందర్శన

కువైట్, జనవరి 19 (రాయిటర్)

మధ్యప్రాచ్యదేశాలలో పర్యటన జరుపుతున్న భారత వాణిజ్య మండలిని సమాఖ్య పతినిధినర్సు నేడు కువైట్ పదుత్వాధికారులు, వాణిజ్యవేత్తలతో చర్చలు జరిపినవి.

బకాయల చెల్లింపునకై పెద్దాపురం మున్సిపల్ టీచర్ల విజ్ఞప్తి

కాకినాడ, జనవరి 19 (పిటిఐ)

టీచర్ల వేతనాల బకాయలు చెల్లించవలసిన కారణంకై పెద్దాపురం మున్సిపాలికి తక్షణం 8లక్షల రూపాయలు మంజూరు చేయాలని మున్సిపల్ టీచర్ల సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది

ఈటీచర్ల సంఘం నిన్న పెద్దాపురంలో సమావేశమై పెద్దిరాజు విజ్ఞప్తి చేసినట్టు సంఘం పరిషత్ కార్యదర్శి శ్రీ ఎమ్. వీరభద్రరావు ఒక ప్రకటనలో తెలియజేశారు

ఈ టీచర్లకు ఐదునెలల జీతాలు ఇవ్వవలసి ఉంది

వ్యవసాయ అభివృద్ధికి ప్రపంచబ్యాంకు సహాయం అవకాశాలపై చర్చలు

వాషింగ్టన్, జనవరి 19 (పి.టి.ఐ)

వ్యవసాయం, విద్యుత్శక్తి, ఎరువుల ఉత్పత్తి రంగాలలో ప్రధానమైన పథకాలకు ప్రపంచ బ్యాంకు అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ నుండి భవిష్యత్తులో సహాయం లభించే అవకాశాలపై భారతదేశ ఆర్థిక మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు రాబర్ట్ మక్‌నమారాతో విస్తృత చర్చలు జరిపారు.

శ్రీ సుబ్రహ్మణ్యం అంతకు ముందు అంతర్జాతీయ దవ్యనిధి అధ్యక్షుడు హెచ్.జి పిటెర్సన్, అమెరికా అర్థశాస్త్రమంత్రి విలియమ్ సైమన్‌ను కలుసుకొని చర్చలు జరిపారు.

అమెరికాలో భారత రాయబారి శ్రీ టి ఎన్. కౌల్ కూడా ఈ చర్చలకు హాజరైనారు.

విద్యుత్శక్తి, ఎరువుల అవసరాలతో పటు వ్యవసాయాభివృద్ధి విషయంలో భారత దేశ అవసరాలపై ఆర్థిక మంత్రి వివరించినట్టు తెలుస్తున్నది

వ్యవసాయ అభివృద్ధికి ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు రాబర్ట్ మక్‌నమారా తన పూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చినట్టు తెలుస్తున్నది

పారిస్‌లోని ఇజ్రేల్ విమాన సంస్థ కార్యాలయంపై దాడి

పారిస్, జనవరి 19 (రాయిటర్)

పారిస్‌లో ఆర్థి విమాన సంస్థలో ఇజ్రేల్‌కు చెందిన ఎల్. అర్ విమాన సంస్థ కార్యాలయంపై సాయుధులైన ఇద్దరు వ్యక్తులు నేడు దాడిజరిపి 10మందిని నిర్బంధించారు.

నిర్బంధితులను విమాన శయంలోని ఒక బాత్‌రూమ్‌లో అడు నిర్బంధించారు.

ఈ దాడిలో ముగ్గురు గాయపడినట్టు తెలుస్తున్నది.

బంగ్లాదేశ్ సరిహద్దు ప్రాంతంలో 50 మంది స్మగ్లర్ల కాల్చివేత

ధాకా, జనవరి 19 (పి.టి.ఐ)

బంగ్లాదేశ్ సరిహద్దు ప్రాంతంలోసాయుధ బలగాలవారు ఇంతవరకు 50 మంది దొంగరవాణా వ్యాపారులను కాల్చి చంపారు.

ఈ 50 మందిలో 20మంది జెస్సోర్ ప్రాంతంలోనూ 21 మందిని రంగపూర్ ప్రాంతంలోనూ, బదుగురిని ధాకా ప్రాంతంలోనూ కాల్చివేసినట్టు సైనికాధికారులు తెలిపారు.

సరిహద్దు వెంబడి ప్రాంతాలలో 700 మందికిపైగా దొంగ రవాణా వ్యాపారులను, సంచి విధ్వంసాలను పైన్యాధికారులు పట్టుకొన్నారు.

కైరో సమీపాన రైలు పట్టాలు తప్పి 6మంది మృతి

కైరో, జనవరి 19 (రాయిటర్)

కైరోకు ఉత్తరదిశగా నిన్న ఒక ఎక్స్‌ప్రెస్ రైలుపట్టాలు తప్పిన కారణంగా 28మంది ప్రయాణీకులు మరణించారు, మరో 52మంది గాయపడ్డారు.

ఆశలు అడియాసలు కావడంతో నూతన మార్గానికై ప్రజల అన్వేషణ: జయప్రకాశ్ వివరణ

జానకగర్, జనవరి 19 (పి టి ఐ)

ఇతర రాష్ట్రాలలో పరిస్థితులు బీహార్‌లా పలికి ఉన్నందున బిహార్‌లో పారంభించిన ఉద్యమం దేశం అంతటా వ్యాపించడం అధర్మమని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేడు ఇక్కడ చెప్పారు

"గరీబీ హటావో" నినాదాన్ని నిలబెట్టుకోవడానికి కాంగ్రెస్ చేసినదేమీ లేదని ప్రజలు ఇప్పుడు గమనించడంతో, వచ్చే ఎన్నికలలో అనేక రాష్ట్రాలలో కాంగ్రెస్‌కు పెట్టుకున్న ఆశలన్నీ అడియాసలుకావడం పరాజయం తప్పదని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ హర్యానాలోనే పసంగిస్తూ చెప్పారు

అవినీతిని, పాలనా అధికార అవమానలను నిర్మూలించడం ద్వారా దేశంలో సంపూర్ణ విప్లవం కోసం పారంభించిన ఉద్యమాన్ని గాంధీ తత్వంలో నిర్వహించాలని లాంచరూ ఎంపరంగా శ్రీ జయప్రకాశ్ నారాయణ్ విజ్ఞప్తి చేశారు

ప్రజా సమస్యలతాలు బాగుపడుతాయని పెట్టుకున్న ఆశలన్నీ అడియాసలుకావడం భారీ పాలకుల నిర్మాణం ద్వారా ప్రజా సౌకర్యం స్థితిగతులను మరుగపరచే ప్రయత్నాలు విఫలం కావడంతో ప్రజలు తమ ఇక్కట్లను అధిగమించడానికి కొత్త మార్గం అన్వేషిస్తున్నారని ఆయనచెప్పారు.

నేటి సదయం శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌కు విమాన శయంలో విద్యార్థిసంస్థల పతినిధులు పమం సర్వోదయ నాయకులు, కొందరు ప్రతిపక్ష కాంగ్రెస్ కార్యకర్తలు గనంగా స్వాగతం చెప్పారు.

వాణిజ్యఒప్పందంపైచర్చలకై భారత అధికార బృందం పాకిస్తాన్‌కు పయనం

న్యూఢిల్లీ, జనవరి 19 (పిటిఐ)

మూడవ వాణిజ్య ఒప్పందంపై చర్చల నిమిత్తం భారత అధికార పతినిధివర్గం నేడు ఉదయం కరాచీమీదుగా ఇస్లామాబాద్ వెళ్ళనది.

8 మంది సభ్యులతోకూడిన ఈ ప్రతినిధి వర్గానికి వాణిజ్యశాఖ కార్యదర్శి శ్రీ కె టి షా నాయకత్వం వహిస్తున్నారు.

ఉభయదేశాలకు వాణిజ్యంపెగల నిషేధాలను తొలగించాలని, ప్రధాన దేశాల పదుత్వ సంస్థలవారుగా వాణిజ్యం నిర్వహించాలని గత నవంబర్ 80వ తేదీనాడు పకటి చన ఒప్పందాన్ని అమలు జరపడానికై ఈ ఒప్పందాన్ని రూపొందిస్తున్నారు

బిహార్ ఉద్యమంపై సిద్ధార్థశంకరరే విమర్శ

పాట్నా, జనవరి 19 (హెస)

అవినీతి నిర్మూలన సర్వోదయ సిద్ధాంతాల పేరుతో సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ దేశంలోఅరాజకత హింసా పవృత్తులను పోత్సహిస్తున్నారని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీసిద్ధార్థ శంకరరే నేడిక్కడ ఆరోపించారు.

పంచాయతీరాజ్ సంస్థల ఆర్థిక వ్యవహారాలు త్వరలో సర్దుబాటు

నెల్లూరు సదస్సులో మంత్రి లక్ష్మణదాస్ ప్రకటన

నెల్లూరు, జనవరి 19 (పిటిఐ)

రాష్ట్రంలో పంచాయతీరాజ్ సంస్థలకు బలోపేతంగా పనిచేయడానికి వీలుగా ఒక ఆర్థిక సహకార సంస్థను ఏర్పాటు చేయనున్నట్టు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీ ఎల్ లక్ష్మణదాస్ పకటించారు

పంచాయతీరాజ్ సంస్థల జాతీయ సదస్సుకు విన్న ఇక్కడ ప్రారంభోత్సవం జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ శ్రీ లక్ష్మణదాస్ పైవిధంగా పకటించారు

రాష్ట్ర పంచాయతీరాజ్ సంస్థలకు ఇప్పటికే ఇవ్వవలసిన 1976 సెప్టెంబరు వరకు మొదటి యూనిట్ పని జరగ ప్రారంభించగలదని రెండవది 1977 మార్చిలో విద్యుత్ ఉత్పత్తి పారంభిస్తుందని తెలిపారు

ఇంకా సివిల్ వర్క్స్ చీఫ్ ఇంజనీర్ సి. రామచంద్రరావు, విద్యుత్శక్తిబోర్డు కార్యదర్శి కె. ఉమాపతి పసంగించారు.

ఇరాక్‌కు రష్యా ఫ్రాన్స్‌ల ఆయుధాలు

లీబర్, జనవరి 19 (ఎఫ్ఎఫ్పి)

సోవియెట్ యూనియన్, ఫ్రాన్సులతో పెద్ద పెట్టున ఆయుధాల శాంపిళ్ళకు ఇరాక్ ఖరీదుల ఒప్పందాన్ని కుదుర్చుకున్నదని ఆనవారి అనే దినపత్రిక నేడు పకటించిందని అత్యంత ఆధునికమైన శతఘ్నులను ఇతర సైనిక సామగ్రిని సోవియట్ యూనియన్ ఇరాక్‌కు సమకూర్చుతున్నదని ఫ్రాన్స్ బాంబులు ఇతర సైనిక శకటాలను సమకూర్చుతున్నదని ఈ పత్రిక తెలుపుతున్నది.

నాగాలను హింసాత్మక చర్యల నుండి మళ్ళించే యత్నాలు

ముఖ్యమంత్రి బిజోల్ వివరణ

న్యూఢిల్లీ, జనవరి 19 (హెస)

హింసాత్మక చర్యలకు పూనుకొన్న నాగాలను వారి పయత్నాలనుండి మళ్ళించడానికి తాము గత కొంతకాలంగా తర్కాలలో ఎట్టి లోపం జరుగనియమని నాగాలాండ్ ముఖ్యమంత్రి శ్రీ బిజోల్ అన్నారు.

శ్రీ బిజోల్ హిందుస్థాన్ సమాచార్ పతినిధితో మాటాడుతూ గత నాలుగేళ్లలోనూ నాగాలాండ్‌లో ఎట్టి హింసా గడన జరుగలేదని అన్నారు.

సమితికి సమర్పించిన మెమొరాండంపై సిక్కిం ప్రధాని విమర్శ

గాంగ్‌టక్ జనవరి 19 (పి. టి ఐ.)

బోగ్యాల్‌ను బలపరచే వ్యక్తులుకొందరు సమితి ప్రధాన కార్యదర్శికి అందజేసిన అతిశయోక్తులతో కూడిన విజ్ఞాపనపత్రాన్ని మానవహక్కుల అంతర్జాతీయ సంస్థ అధ్యక్షులు బలపరచడంపై సిక్కిం ముఖ్యమంత్రి కాజిలెందుప్‌దోర్జీ ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు

సిక్కిమ్ ముఖ్యమంత్రి దోర్జీ నిన్న విడుదల చేసిన ప్రకటనలో ఈ మానవ హక్కుల సంస్థ అనేది చాలాకాలంగా ఉంది ఉన్నదయితే సిక్కిం ప్రజల సమస్యలను ఏనాడో తీసుకొనవలసి ఉండేదని 1973లో సిక్కిం ప్రజలు తిరుగుబాటు చేయడంవల్ల కష్టాలనుండి గట్టెక్కి గలిగారని తెలిపారు.

సిక్కిం ప్రజలు తమ హక్కులకొరకు సాగించిన ఆందోళన ఫలితమే 1973 ఉద్యమమని 1974లో ఎన్నికలు జరిగాయని న్యాయంగా నిష్పాక్షికంగా జరిగిన ఆ ఎన్నికలకు సిక్కిం ప్రజల హర్షాన్ని వ్యక్తం చేశారని సిక్కిం ముఖ్యమంత్రి తెలిపారు.

నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం దేవరకొండశాఖ

దేవరకొండ, జనవరి 19

తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం దేవరకొండశాఖ ఎన్నికలు ఇటీవల జరిగినవి. కేంద్ర సంఘ అధ్యక్షుడు శ్రీ వి ఓడయ్య, జిల్లా సంఘ కార్యదర్శి శ్రీ జి. లింగయ్య ఎన్నికలు నిర్వహించారు.

గౌరవ అధ్యక్షుడు శ్రీ సి. నారాయణ అధ్యక్షుడు శ్రీ పి. కిష్టయ్య సహాధ్యక్షుడు శ్రీ ఎస్. డి యూసుఫ్ ఉపాధ్యక్షులు శ్రీ వి లింగస్వామి శ్రీ నాగప్ప ప్రధాన కార్యదర్శి శ్రీ వి. కృష్ణమాచారి కార్యదర్శులు శ్రీ జి. మాదవులు శ్రీ యం. రామచందం, శ్రీ యం. డి ఖాదర్ ఖాన్, ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ శ్రీరాములు కోశాధికారి శ్రీ ఆర్. చంద్రయ్య.

పుదుచ్చేరిలో వచ్చేనెల 4న ఆయుర్వేదంపై సదస్సు

హైదరాబాదు, జనవరి 19

పుదుచ్చేరిలోని అరవిందా శ్రమంలో వచ్చేనెల 4వ తేదీన "యోగశాస్త్రం, ఆయుర్వేదం" పేర అఖిల భారత స్థాయిలో సదస్సు జరుగుతుంది.

రాష్ట్ర ఆయుర్వేద వైద్యుల సంఘం కార్యదర్శి శ్రీ కె సత్యనారాయణ స్వామి ఒక ప్రకటనలో ఈ విషయం తెలియజేశారు.

ఈ సదస్సుకు శ్రీ సి.పి.ఎన్. సింగ్ ప్రారంభోత్సవం చేస్తారు.

ఈ సదస్సులో పాల్గొనదలచిన వారు తనను సంప్రదించాలని శ్రీసత్యనారాయణ స్వామి తెలియజేసారు.

నీటితీరువా హెచ్చింపుపై 27న నిరసనప్రదర్శనలు

రాష్ట్ర జనసంఘం నిర్ణయం

హైదరాబాదు జనవరి 19

నీటి తీరువా రేట్లను హెచ్చిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన ఆర్డినెన్సుల పట్ల ఈనెల 27న నిరసనను తెలపడానికి రాష్ట్ర జనసంఘం నిర్ణయించింది ఈ సందర్భంగా జిల్లా యూనిట్లకు ఆదేశాలు ఇచ్చింది.

ఈ ఆర్డినెన్సులకు వ్యతిరేకంగా ప్రదర్శనలు ఏర్పాటు చేయడానికి జనసంఘ కార్యకర్తలు గ్రామాలకు వెళ్ళగలరని రాష్ట్ర శాఖ కార్యదర్శి బంగారు లక్ష్మణ్ తెలియజేసారు.

పంచాంగం

సోమవారం - జనవరి 20

స్వస్తిశ్రీ చాంద్రమాన ఆనందనామ సంవత్సరం పుష్య శుక్ల సప్తమి ఉదయం గం. 8.02 నిముల వరకు తదుపరి అష్టమి. రేవతి ఉదయం గం. 8-15 నిముల వరకు తర్వాత అశ్విని వర్జ్యంలేదు.

దినమంతయూ సర్వసాధారణముగా అశుభము.

ఉదయము కొత్త వ్యాపారముల ప్రారంభమునకూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ గృహసమితియందు మార్పులకూ అశుభము.

మధ్యాహ్న సాయం సమయములు క్రిడారంగ సంబంధ విషయములకూ, వినోదరంగ సభలకూ అశుభము.

వ్యాపారరంగము. నిండు బంగారములు స్థిరములు. షేర్ల ధర తగ్గును. కూలిలు, కూలి గింజలు, పత్తి, జనవరి నెల యథా తథముగా నుండును.

ఇబ్రహీంపట్నంలో బలహీనవర్గాల సంక్షేమ దినం

హైదరాబాదు, జనవరి 19

హైదరాబాదు జిల్లా ఇబ్రహీంపట్నంలో నేడు బలహీనవర్గాల సంక్షేమ దినోత్సవం సమితి అధ్యక్షుడు శ్రీ ఇ. వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగింది.

వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ బి. ఎల్. నరసింహారావు అసిస్టెంటు డైరెక్టర్ శ్రీ ఎన్. వెంకటరెడ్డి పర్యవేక్షణలో బలహీనవర్గాల వారికి వ్యవసాయ శిక్షణ తరగతులు నిర్వహించారు.

బి.డి.వో శ్రీ లక్ష్మీప్రసాద్, బలహీనవర్గాల వారికి ఇళ్ల స్థలాలకు పట్టాలు, పాడి పశువులకు కుటు మివన్లు, వ్యవసాయ పరికరాలు పంపిణీచేయడంలో తోడ్పడారు.

ఇబ్రహీంపట్నం సర్పంచ్ శ్రీ కె యాదగిరిరెడ్డి, కంట్రోల్ సర్పంచ్ శ్రీ శంకరరెడ్డి, సుభాన్‌పూర్ సర్పంచ్ శ్రీ గోపాలరెడ్డి, అమీర్‌పేట సర్పంచ్ శ్రీ వి. అంజయ్య, గొల్లూరు సర్పంచ్ శ్రీ హమ్మద్ అలిఖాన్ ఈ ఉత్సవంలో పాల్గొన్నారు.

కైకలూరులో బలహీనవర్గాలకు పాడిపశువుల పంపిణీ

విజయవాడ జనవరి 19 (పి.టి ఐ)

కృష్ణాజిల్లాలోని మచిలీపట్టణం: కైకలూరులో నేడు వెనుకబడినవర్గాల సంక్షేమ దినోత్సవం సందర్భంగా హరిజనులకు, వెనుకబడిన వర్గాలకు చెందిన వారుగు వందల కుటుంబాలకు సుమారు 4 లక్షం రూపాయల విలువగల పాడిపశువులు, కుటుమివను, సైకిళ్లరిక్షాలు, బాతులు పంచిపెట్టారు.

నేడు వుదయం మచిలీపట్టణంలో ఈ సందర్భంగా జరిగిన సభలో పౌరసంక్షేమశాఖ కార్యదర్శి శ్రీ ఎమ్. ఎ. హమీద్ జిల్లాకలెక్టర్ శ్రీ కె. ఆర్. వేణుగోపాల్ ప్రసంగించారు.

శ్రీ పి. కోటేశ్వరరావు సభకు అధ్యక్షత వహించారు.

సాయంత్రం కైకలూరులో జరిగిన సభలో మంత్రి శ్రీ దనుమాలు వెంకటరావు పేద హరిజనులకు ఇళ్ళస్థలాలకు పట్టాలు పంచిపెట్టారు.

21న నిరుద్యోగ వ్యవసాయ పట్టుభద్రుల సమావేశం

హైదరాబాద్, జనవరి 19

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ పేరాదరం సమావేశం ఈ నెల 21వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు వరంగల్‌లో కలెక్టోఆపరేటివ్ యూనియన్ భవనంలో రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ జె చొక్కారావు అధ్యక్షతన జరుగుతుంది

వ్యవసాయ ఉత్పత్తులను పెంచడానికై నిరుద్యోగ వ్యవసాయ పట్టభద్రుల సేవలను వినియోగించుకోవడానికిగాను వారికి ఆరు నెలలు శిక్షణనిచ్చి రసాయనిక ఎరువులు క్రిమి సంహారకాలు మేలిరకం విత్తనాల డీలర్‌షిప్‌ను ఇవ్వడానికి ఈ విధంగా వారికి ఉపాధి కల్పించి వారి సేవలను వినియోగించడానికిసంకల్పించారు జాతీయ బ్యాంకులుగాని రాష్ట్రవ్యవసాయ శాఖకాని వీరికి తగు ఉపాధిని కల్పించి వీరి సేవలను వినియోగించు కొనలేక పోతున్నది. వీరి సమస్యలను చర్చించడానికి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నారు

టాంజానియా ప్రధాని బెంగుళూరు పయనం

న్యూఢిల్లీ, జనవరి 19 (పి టి ఐ)

టాంజానియా రెండవ ఉపాధ్యక్షుడు, ప్రధాన మంత్రి అయిన రిషిది మహమ్ కవవా నేటి ఉదయం ఇక్కడినుండి బెంగుళూరుకు విమానంలో వెళ్ళారు.

ఆయన ఇక్కడ ఐదు రోజులపాటు ఉన్నారు. ఈ ఐదురోజులు ఆయన ఉపరాష్ట్రపతితోనూ ప్రధాన మంత్రితోను చర్చలు జరిపారు

విమానాశ్రయంలో ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, రక్షణ శాఖ మంత్రి శ్రీ రామ్‌నివాస్‌మిర్ధా, నగరాభివృద్ధి మేయర్ ఇంకా ఇతర అధికారులు ఆయనకు వీడ్కోలు చెప్పారు.

బెంగుళూరు బొంబాయి, గోవా ప్రదేశాలలో పారిశ్రామిక సంస్థల సందర్శన నిమిత్త ఆయన ఈ నెల 22వ తేదీన దారుస్సలామ్‌కు వెళతారు.

రైల్వేసిగ్నల్ పరికరాలు అపహరిస్తున్న ముఠా అరెస్టు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 19

వంగపల్లి, బీబీనగర్ ఇంకా ఇతర ప్రదేశాలలో సిగ్నల్ పరికరాలు అపహరిస్తున్న ఒక ముఠాను సికింద్రాబాద్ డివిజన్ రైల్వే రక్షక దళాధికారులు నిన్న పట్టుకొన్నారు

ఈ ముఠా పెద్ద ఎత్తున దొంగతనాలు జేసినట్టు తెలుస్తున్నది

వీరు అపహరించిన వస్తువులను కూడా అధికారులు స్వాధీనం చేసుకొన్నారు.

ప్రతిపక్షాల విలీనానికి చరణ్ సింగ్ సూచన

పాట్నా జనవరి 19 (పి.టి.ఐ)

లోక్‌సభకు, రాష్ట్రశాసనసభ్యులకు ఎంత త్వరగా ఎన్నికలు జరిగితే దేశానికి అంత మంచిదని భారతీయ లోక్‌దళ్ అధ్యక్షుడు శ్రీ చరణ్ సింగ్ అన్నారు.

ఆయన నిన్న ఇక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, ఎన్నికలు అంత స్థాగాజరిగే పక్షంలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ మరిన్ని అధికారాలు చేజిక్కించుకొనే ప్రమాదం ఉన్నదని హెచ్చరించారు.

అధికార పార్టీని ఎదుర్కోడానికి గాంధేయ సిద్ధాంతంలో నమ్మకం ఉన్న పార్టీలన్నీ ఏకపార్టీగా రూపొందాలని శ్రీ చరణ్ సింగ్ అన్నారు.

ఇరవకు సంబంధించినంతవరకు తమ పార్టీ, ఇతర పార్టీలను కలుపుకోడానికి సంసిద్ధంగా ఉన్నదని కూడా ఆయన చెప్పారు.

గాంధేయ సిద్ధాంతంలో నమ్మకమున్న పార్టీలన్నీ ఏక పార్టీగా రూపొందే పక్షంలో పార్టీ పేరు విషయంలోగాని, నాయకత్వం విషయంలోగాని, పతాకాన్ని నిర్ణయించే విషయంలోగాని తమ పార్టీ ఎట్టి పట్టింపులకు లోనుకాదని శ్రీ చరణ్ సింగ్ అన్నారు.

ఇతర పార్టీలు తమ పార్టీలో కలవడానికి ముందుకువచ్చే పక్షంలో విధానాలలోనూ కార్యక్రమాల పరిశీలన పద్ధతులు చేసుకోడానికికూడా తమ పార్టీ సంసిద్ధంగా ఉన్నదని ఆయన వెల్లడించారు

"మా పార్టీకి కావలసిందల్లా, పార్టీ విధానాలు, కార్యక్రమాలు గాంధేయ సిద్ధాంతానికి" అనుగుణంగా ఉండడమే అని చరణ్ సింగ్ అన్నారు.

పత్రికా ప్రతినిధులు అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ ఆయన, ఈ విషయంలో వివిధపార్టీల నాయకులు వ్యక్తిగతంగా వెలిబుచ్చిన అభిప్రాయాలు సంతృప్తికరంగా ఉన్నాయని చెప్పారు.

"ఎన్నికలలో పోటీకి ప్రతిపక్షాలన్నీ ఐక్యసంఘటనగా రూపొందడంవల్ల ప్రయోజనం కలుగుతుందని నాకు నమ్మకం లేదు. ఇదివరకటి అనుభవాలు గూడా దీన్ని నిరూపించాయి వివిధ పార్టీలన్నీ ఏక పార్టీగా రూపొందే పక్షంలోనే అధికార పార్టీని సమర్థవంతంగా ఎదుర్కొనగలుగుతాయి" అని ఆయన స్పష్టీకరించారు.

బీహార్ ఉద్యమం తరహాలో ఉత్తర ప్రదేశ్‌లోకూడా త్వరలో ఉద్యమాన్ని ప్రారంభించనున్నట్టు శ్రీ చరణ్‌సింగ్ చెప్పారు.

శ్రీ కర్పూరి ఠాకూర్‌కూడా ఈ పత్రికా ప్రతినిధుల సమావేశానికి హాజరయ్యారు.

పుదుచ్చేరి సభలో యోగవిద్యపై చర్చ

హైదరాబాద్, జనవరి 19

ఫిబ్రవరి 4వ తేదీన పుదుచ్చేరిలో జరుగనున్న అఖిలభారత యోగ ఆయుర్వేద మహాసభలకు నగరంలోని పతంజలి యోగ పరిశోధన కేంద్రానికి చెందిన సుప్రసిద్ధ యోగి శ్రీ రామానందయోగిని ఈ కేంద్రానికి చెందిన శ్రీ జి. ఎన్. మేల్కోటేను ఎంపికి ఆహ్వానించినట్టు అఖిల భారత ఆయుర్వేద కాంగ్రెస్ కార్యదర్శి సత్యనారాయణ స్వామి తెలియజేసారు.

'మొహెంజదారో, ప్రాచీన ద్రావిడ లిపులు ఒకటే'

మద్రాసు, జనవరి 19

కంప్యూటర్ల సహాయంతో మొహెంజదారో లిపిని గురించి పరిశోధనలు జరుపుతూన్న సోవియట్ పండితుల బృందం, ఆ లిపి ప్రాచీన ద్రవిడ లిపియేకావచ్చునని అభిప్రాయ పడుతున్నారు. వారు ఇప్పటికి ఇంగ్లీషులో "ప్రొటో ఇండికా-16" "ప్రోటో ఇండికా-99" అనేరెండు గ్రంథాలను ప్రచురించారు మూడో గ్రంథం "ప్రోటో ఇండికా-62" త్వరలోనే ప్రచురింపబడుతుంది.

ఈ విషయాన్ని పసుల సోవియట్ ఇండాలజిస్టు బహు గ్రంథకర్త అయిన ప్రొఫెసర్ జి ఎమ్ బొంగార్‌లెవిన్, ఇటీవల మద్రాసులో చెప్పారు

ద్రవిడ, ప్రాచీన ద్రవిడ సంస్కృతిని గురించి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ ప్రొఫెసర్ బొంగార్డ్‌లెవిన్ యిలా అన్నారు "మొహెంజదారో భాష ద్రవిడ భాషయే అనే సిద్ధాంతాన్ని మనం అంగీకరించినట్లయితే ద్రవిడ సంస్కృతి మొహెంజదారో నాగరికతకాదా వ్యాపించిందని మనం భావించవచ్చు"

ద్రవిడుల పుట్టుక దక్షిణ భారతంలో గాక ఇతర భాగాలలోనే ఎక్కడో అయి వుండాలని ఆయన అన్నారు

భారత, మధ్య ఆసియాలమధ్యనుండిన సాంస్కృతిక సంబంధాల చరిత్రను వివరిస్తూ ఆచార్య బొంగార్‌లెవిన్, యీసంబంధాలు కిసుపూర్వం శిశ శతాబ్దం నాటి నుంచి వున్నాయని తెలిపే సాక్ష్యాలు కలవన్నారు. ఇటీవలే అయన మధ్యఆసియా రిపబ్లిక్ అయిన తుర్కమేనియాలోహరప్పా పాతలు, ముద్రికలు ఇతర వస్తువులు కనుగొన్నారు. అవి యీ అభిప్రాయాన్ని దృఢపరుస్తున్నాయి.

సోవియట్ మధ్య ఆసియాలో దొరికిన కుషాన్ సామ్రాజ్యకాలపు వస్తువులు అనేకం ప్రత్యేక అస్తిత్వాన్ని కలిగిస్తున్నాయి కుషానుల కాలంలో భారతదేశమూ, మధ్య ఆసియాలోని కొన్ని భాగాలు కుషాన్ సామ్రాజ్యంలో చేరి వున్నాయి. అందుచేత ఆ కాలంలో యీ రెండు ప్రాంతాలమధ్య ప్రత్యేకించి సన్నిహిత సంబంధాలున్నాయి భారతదేశంలో కనుగొనబడిన వస్తువులు కూడా చాలా మంది మధ్య ఆసియా వాసులు భారతదేశానికి వచ్చారని, వారు తమలో మధ్య ఆసియా సంస్కృతి లక్షణాలను చాలా బాగని తీసుకు వచ్చారని ఋజువు పడుతోంది.

ఆ తరువాత క్రీ శ. 1-2 శతాబ్దాలలో బౌద్ధ మతం భారతదేశం నుంచి మధ్య ఆసియాకు వ్యాపించింది మధ్య ఆసియాలో చేసిన చాలా బౌద్ధస్తూపాలను బౌద్ధ మతానికి చెందిన చిత్ర పటములను, శిల్పాలను వర్ణ చిత్రాలను కనుగొన్నాము ఉదాహరణకు మాకు దొరికిన 11 మీటర్ల పొడవుగల పెద్ద బుద్ధ విగ్రహం. భారతదేశంలోని కుసినారాలో దొరికిన బుద్ధ విగ్రహాన్ని పోలివుంది. బ్రాహ్మీ లిపిలో వ్రాయబడిన చిత్ర పటులు చాలా వెలికి తీయబడ్డాయి ప్రాచీన కాలంలో మన రెండు దేశాలకు మధ్య వుండిన సాంస్కృతిక సంబంధాలకు యిప్పటి మంచి ఉదాహరణలు అని ఆచార్య బొంగార్డ్ లెవిన్ పేర్కొన్నారు.

భారత దేశ చరిత్రపట్ల సంస్కృతిపట్ల సోవియట్ ప్రజలు చూపుతున్న గొప్ప ఆసక్తిని గురించి కూడా ఆయన పేర్కొన్నారు భారతదేశం గురించి పుస్తకాలు ఎక్కువ ప్రచురింపబడుతూవుండటం అనివెంటవెంటనే అమ్ముడు పోతూ వుండటం యీ ఆసక్తికి నిదర్శనం అన్నారాయన.

ఇటీవల కనుగొనబడిన పురావస్తు సంపదల ఆధారంగా ఆచార్య బొంగార్ లెవిన్ రచించిన "భారత, మధ్య ఆసియా దేశాల సంస్కృతి" అనే గ్రంథం 1972లో కలకత్తాలో ప్రచురింపబడింది. ఈ గ్రంథంలో ప్రాచీన కాలంనుండి భారతదేశం, మధ్య ఆసియాలకు గల సాంస్కృతిక సంబంధాలు వివరించబడ్డాయి.

బొంగార్ లెవిన్ రచించిన "మౌర్యుల కాలంలో భారతదేశం", అంటనోవా, కొంటోవ్‌స్కీ, బొంగార్డ్ లెవిన్‌రచించిన "భారతదేశ చరిత్ర" అనే గ్రంథాలు, 18 వేల పుటలు ఒకవారం రోజులలో ఉర్దు అయిపోయాయి. బొంగార్డ్ రచించిన "మౌర్యులకాలంలో భారతదేశం" అనే గ్రంథం ఇంగ్లీషులో త్వరలోనే భారతదేశంలో ప్రచురింపబడుతుంది.

సోవియట్ యూనియనులో భారత విజ్ఞానార్యయనం గురించి ప్రస్తావిస్తూ ప్రాచ్య విజ్ఞానాధ్యయనసంస్థలోనిభారతదేశవిభాగం బాలా పెద్దదని బొంగార్డ్ లెవిన్ చెప్పారు. అందులో భారతీయ, ద్రవిడ భాషలను గురించి 60 మంది ప్రముఖ పండితులు పరిశోధనలు జరుపుతున్నారు. తెలుగు, కన్నడ, మలయాళంవ్యాకరణాలు "ప్రాచ్య భాషలు" అనే పత్రికా పత్రురణల వరుసలో ప్రచురింపబడ్డాయి. ఇటీవలి సంవత్సరాలలో ప్రచురింపబడినమరో ముఖ్య ప్రచురణ తమిళ, తెలుగు, కన్నడ, మలయాళం, రాష్ట్రాలలో సాహిత్యం అనేది మాస్కో, లెనిన్‌గ్రాడ్ విశ్వవిద్యాలయాలలో నేర్పబడిన విద్యా పీఠాలలో భారతీయ భాషల గురించి చాలా మంది విద్యార్థులు అధ్యయనం చేస్తున్నారు. ఇటీవలనే ప్రచురింపబడిన తమిళ-రష్యన్ నిఘంటువు గొప్ప ప్రాదరణ పొందింది, అనిఆయన పేర్కొన్నారు.

సోవియట్-భారత సాంస్కృతిక ఆదాన ప్రదాన కార్యక్రమం క్రింద యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్ వారి ఆహ్వానం మీద ఇక్కడికి వచ్చిన ఆచార్య బొంగార్డ్ లెవిన్ భారతదేశంలో రెండు నెలలు పర్యటిస్తారు.

41 సంవత్సరాల వయస్సుగల యీ సోవియట్ ఆచార్యులు, సోవియట్ విజ్ఞాన శాస్త్ర పరిషత్తు చందిన పార్శ్వ విజ్ఞానాధ్యయన సంస్థలో పని చేస్తున్నారు పాచీన భారత దేశ చరిత్ర, సంస్కృతి పట్ల ఆయనకు ప్రత్యేక ఆసక్తి వుంది

మద్రాసు విశ్వవిద్యాలయ ఆచార్యుల బృందంతోపాటు కవావా బెంగుళూరు వెడుతూ హైదరాబాద్ విమానాశ్రయంలో కొద్ది సేపు ఆగిన సందర్భంలో ఆయన తన పరిశోధనలను తెలియజేశారు

టాంజానియాలోని భారత హైకమిషనర్ శ్రీ కె డి శర్మ కూడా కవావాలో పాల్గొనేందుకు బెంగుళూరు వెడుతున్నారు.

శ్రీ శర్మ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ 250మంది టాంజానియా విద్యార్థులు హైదరాబాద్‌లోని ఎస్ ఐ.ఇ.టి లో శిక్షణ ముగించి ఢిల్లీకి ప్రయాణమైనారని, మరొకొన్ని బృందాలను లగు పరిశ్రమలో శిక్షణకు పంపాలని టాంజానియా యోచిస్తున్నదని చెప్పారు.

టాంజానియాలో ఒక సైకిళ్ళ తయారీ ఫ్యాక్టరీ, ఒక స్టీమ్ రోలింగ్‌మిల్, ఒక సిమెంట్ ఆస్‌బెస్టాస్ ఫ్యాక్టరీ, వ్యవసాయ పరికరాల ఫ్యాక్టరీ స్థాపనకు ఇండియా టాంజానియాకు తన సహకారాన్ని అందజేస్తున్నదని శ్రీ శర్మ చెప్పారు.

టాంజానియా లోకి గొరా దక్కెర ఫ్యాక్టరీ అభివృద్ధికి ఇండియా ఆర్థిక సహాయం అందజేసే ప్రతిపాదన ఉన్నదనీ, లగు పరిశ్రమల స్థాపన లోగుగనుల పరిశ్రమల అభివృద్ధికై కూడా టాంజానియా ఇండియా నుండి సహాయం కోరిందనీ శ్రీ శర్మ చెప్పారు.

5 వందల మంది భారతీయ నిపుణులు ప్రస్తుతం టాంజానియాలో పని చేస్తున్నారనీ, మరో 120 మంది ఉపాధ్యాయులను 100 మంది నీటి పారుదల ఇంజనీర్లను ఉద్యోగాలలోనికి తీసుకొనడానికై టాంజానియా అధికారుల బృందం ఢిల్లీవచ్చిందని ఆయన అన్నారు

31న లోక్‌సభకు రైల్వే సిబ్బంది మెమొరాండం సమర్పణ

న్యూఢిల్లీ, జనవరి 19 (పి టి ఐ.)

కనీస వేతనం 42% రూపాయలగా నిర్ణయించాలనీ, బోగ్గుగనుల సిబ్బందితో సమానంగా కరువుభత్యం చెల్లించాలనీ, గత సమ్మెకాలంలో ఉద్యోగాలనుండి తొలగించిన సిబ్బందిని తిరిగి ఉద్యోగాల లోనికి తీసుకోవాలని కోరుతూ జనవరి నుండి రైల్వే సిబ్బంది ఈ నెల 31న పార్లమెంటు భవనం వద్దకు ఊరేగింపుగా వెళ్ళి లోక్‌సభకు ఒక మెమొరాండం సమర్పిస్తారు.

అఖిల భారత రైల్వేసిబ్బంది సమాఖ్య అధ్యక్షుడు శ్రీ జార్జ్‌ఫెర్నాండెజ్ ఈ సందర్భంగా ఒక ప్రకటన చేస్తూ జనవరి 31న దేశవ్యాప్తంగా రైల్వే సిబ్బంది కోర్కెలదినం జరుగుతుందని తెలియజేశారు.

పెద్దపల్లిలో ఆటల పోటీల పరిసమాప్తి

(ఆంధ్రభూమి విలేకరి)

పెద్దపల్లి, జనవరి 19

కుమార్ శ్రీనివాసరెడ్డి స్మారక బాడ్మింటన్, బాస్కెట్‌బాల్ బాల్‌బాడ్మింటన్ పోటీలు ఇటీవల ఇక్కడ మూడురోజుల పాటు విజయవంతంగా జరిగినవి.

కరీంనగర్, అదిలాబాద్, వరంగల్ ఈ మూడు జిలాల క్రీడాకారులు పాల్గొన్న ఈ టోర్నమెంట్‌కు భూ సంస్కరణల ప్రత్యేకాధికారి శ్రీ దయాకరరావు ప్రారంభోత్సవం చేశారు. టోర్నమెంట్ కమిటి అధ్యక్షుడు శ్రీ ఎం. విజాసరెడ్డి తొలుత స్వాగత మిచ్చారు.

పెద్దపల్లి పంచాయతీసమితి అధ్యక్షుడు శ్రీ జి రామగోపాలరావు పోలీసు డిప్యూటి సూపరింటెండెంట్ శ్రీ వి. వరదయ్య ప్రభృతులు ప్రసంగించారు.

23న నగరంలో తపాలా సిబ్బంది సాంస్కృతికోత్సవం

హైదరాబాద్, జనవరి 19

అఖిలభారత తపాలా సిబ్బంది సాంస్కృతికోత్సవాలకు ఈనెల 23వతేదీ మధ్యాహ్నం 1గంటకు రవీంద్రభారతిలో టెలిఫోన్స్ జిల్లామేనేజర్ జయరామన్ సలేమణి శ్రీమతి ఎం జి. జయరామన్ ప్రారంభోత్సవంచేస్తారు.

ఈ సందర్భంలో జరిగే ఎనికల పోటీలు సంగీత నృత్యపోటీలలో తంతి తపాలాసిబ్బంది, ఈ సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొంటారు.

మర్నాడు సాయంత్రం 6గంటలకు బహుమతి ప్రదానం జరుగుతుంది.

శ్రీహరికోట రాకెట్ కేంద్రంనుండి త్వరలో ఉపగ్రహ ప్రయోగం

మచిలీపట్నం, జనవరి 19 (పి.టి.ఐ)

ప్రయోగాత్మకంగా నల్లపెక్కలోల ఐదువేల ఉపగ్రహాన్ని శ్రీహరికోటా రాకెటు ప్రయోగకేంద్రంనుండి త్వరలో ప్రయోగిస్తారని తిరువేంద్రంలోని విక్రమసారాభాయ్ రోదసీపరిశోధనా కేంద్రం ఇంజనీర్ శ్రీ నాగేశ్వరరావు ఇక్కడ తెలిపారు.

ఉపగ్రహాన్ని తిరువేంద్రంలోని రోదసీ పరిశోధనా కేంద్రంలో తయారు చేస్తున్నారని శ్రీ నాగేశ్వరరావు గత గురువారం నాడు బందరు రోటరీక్లబ్బు సమావేశంలో ప్రసంగిస్తూ చెప్పారు.

విద్యార్థిపరిషత్ కార్యకర్త ఎమ్. పుల్లారెడ్డిపై దాడి

హైదరాబాద్, జనవరి 19 (పిటిఐ)

నగర మెడికల్ కాలేజీ తృతీయ సంవత్సరం విద్యార్థి అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నగరశాఖ ఆర్థికవ్యవహారాల కార్యదర్శి శ్రీ ఎమ్ పుల్లారెడ్డిపై గతరాత్రి కొందరు విద్యార్థులు దాడిచేసి హాకీకర్రలతో అతడ్ని కొట్టి తీవ్రంగా గాయపరచారు.

ఆయన క్రమంగా కోలుకుంటున్నట్టు తెలియవచ్చింది

ఈ సందర్భంగా ఉమాపతిరెడ్డి అనే ఒక విద్యార్థి నాయకుణ్ణి అరెస్టు చేశారు.

మెడికల్ కాలేజీవద్ద హాస్టల్ వద్దసాయుధ పోలీసు దళాలు కాపలా కాస్తున్నాయి.

విద్యార్థి పరిషత్ నగరశాఖ ఈ సందర్భంగా ఒక ప్రకటనలోనూ ఈ దుండగాన్ని తలపడిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరినట్టు హిందూస్తాన్ సమాచార వార్తాసంస్థ తెలియజేసింది

లఘు పరిశ్రమల రంగంలో అభివృద్ధిపట్ల కవావా ప్రశంస

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 19

మనదేశం లగు పరిశ్రమలరంగంలో సాధించిన అభివృద్ధిని టాంజానియారెండవ ఉపాధ్యక్షుడు, ప్రధాని రషిదీకవావా ప్రశంసించారు

ఇరుమంది సభ్యులుగల టాంజానియా బృందంతోపాటు కవావా బెంగుళూరు వెడుతూ హైదరాబాద్ విమానాశ్రయంలో కొద్ది సేపు ఆగిన సందర్భంలో ఆయన తన ప్రశంసలను తెలియజేశారు

టాంజానియాలోని భారత హైకమిషనర్ శ్రీ కె డి శర్మ కూడా కవావాలో పాల్గొనేందుకు బెంగుళూరు వెడుతున్నారు.

శ్రీ శర్మ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ 250మంది టాంజానియా విద్యార్థులు హైదరాబాద్‌లోని ఎస్ ఐ.ఇ.టి లో శిక్షణ ముగించి ఢిల్లీకి ప్రయాణమైనారని, మరొకొన్ని బృందాలను లగు పరిశ్రమలో శిక్షణకు పంపాలని టాంజానియా యోచిస్తున్నదని చెప్పారు.

టాంజానియాలో ఒక సైకిళ్ళ తయారీ ఫ్యాక్టరీ, ఒక స్టీమ్ రోలింగ్‌మిల్, ఒక సిమెంట్ ఆస్‌బెస్టాస్ ఫ్యాక్టరీ, వ్యవసాయ పరికరాల ఫ్యాక్టరీ స్థాపనకు ఇండియా టాంజానియాకు తన సహకారాన్ని అందజేస్తున్నదని శ్రీ శర్మ చెప్పారు.

టాంజానియా లోకి గొరా దక్కెర ఫ్యాక్టరీ అభివృద్ధికి ఇండియా ఆర్థిక సహాయం అందజేసే ప్రతిపాదన ఉన్నదనీ, లగు పరిశ్రమల స్థాపన లోగుగనుల పరిశ్రమల అభివృద్ధికై కూడా టాంజానియా ఇండియా నుండి సహాయం కోరిందనీ శ్రీ శర్మ చెప్పారు.

5 వందల మంది భారతీయ నిపుణులు ప్రస్తుతం టాంజానియాలో పని చేస్తున్నారనీ, మరో 120 మంది ఉపాధ్యాయులను 100 మంది నీటి పారుదల ఇంజనీర్లను ఉద్యోగాలలోనికి తీసుకొనడానికై టాంజానియా అధికారుల బృందం ఢిల్లీవచ్చిందని ఆయన అన్నారు

ఇబ్రాహీం పటణంలో నిరుద్యోగుల సదస్సు

హైదరాబాద్, జనవరి 19

తాలూకా యువజన సమాఖ్య ఆధ్వర్యాన ఇబ్రాహీం పటణంలో ఇటీవల నిరుద్యోగుల సదస్సు జరిగింది. తాలూకాలోని మారుమూల గ్రామాలనుండి వచ్చిన పెక్కుమంది నిరుద్యోగులు ఈసదస్సులో పాల్గొన్నారు విద్యార్థి ఫెడరేషన్ హైదరాబాద్‌శాఖ అధ్యక్షుడు శ్రీ ఎన్. బషీర్ ఈ సదస్సుకు ప్రారంభోత్సవం చేసారు.

వుద్యోగ సాధనకై తాము చేస్తున్న ప్రయత్నంలో తాము ఎదుర్కొంటున్న చిక్కులను నిరుద్యోగులు వివరించారు. తల్లిదండ్రులు అస్సిని ఇంటోవున్న పొమ్మగిన అంతా తాకిట్టు పెట్టినా ఏ కియింది వ్యయం చేసినా ఇంకావరకు వుద్యోగందొరకలేదని కొందరు ప్రతినిధులు చెప్పగా ఉద్యోగం కోసం తాను ఒక అధికారికి పదమూడు వందల రూపాయలు లంచమిచ్చినా ఇంతవరకు ఉద్యోగం లభించలేదని ఒక నిరుద్యోగి చెప్పారు.

మహమ్మద్ మహమూద్‌పాషా కన్వీనరుగా ఏర్పడిన కమిటిలో శ్రీ జి. సత్యనారాయణ, బి. మల్లారెడ్డి, కె. జంగయ్య, పి. జంగారెడ్డి పి నరసింహారెడ్డి, కె పకాశరెడ్డి డి వర్కోజి, కలీగప్ప రామతందర్, టి. యాదయ్యలను సభ్యులుగా నియమించారు

స్థానిక నాయకుడు శ్రీ కె. కృష్ణమూర్తి సందేశమిచ్చారు.

నాచారంలో ఆసుపత్రి స్థాపనకు సహాయం

వైద్య ఆరోగ్య శాఖల డైరెక్టర్ హామీ

గజవెల్లి జనవరి 19

నాచారం లక్ష

పేద ప్రజల అభివృద్ధి ప్రత్యేక కార్యక్రమాల అమలుకు ప్రాధాన్యం

సాంఘిక దినోత్సవ సందర్భంగా రేడియో ప్రసంగంలో ముఖ్యమంత్రి వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 19

పేద వర్గాలకు ప్రతి విషయంలోనూ ప్రత్యేక ప్రాధాన్యంఇస్తూ అభివృద్ధి కార్యక్రమాలను అమలుజరుపుకోవడం ద్వారానే త్వరితగతిని సమసమాజ నిర్మాణం సాధ్యపడగలదని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు సాంఘిక దినోత్సవం సందర్భంగా ఆలిండియారేడియాలో ప్రసంగించారు. ఆయన ఇంకా ఇలా అన్నారు.

"సంఘంలో పేద ప్రజలకు తినడానికి తిండి, వుండడానికి యిల్లు, కట్టుకోడానికి బట్టకల్పించడమే ఏ ప్రభుత్వానికైనా మొట్టమొదటి కర్తవ్యం. పంచే మరాజ్యాన్ని నెలకొల్పదలచిన ప్రభుత్వానికి యిది మరీ అవసరం. భారతదేశాన్ని సంక్షేమ రాజ్యంగా తీర్చిదిద్దాలని మనం అనుకుంటున్నాం. మనం ఆదర్శంగా పెట్టుకున్న సోవియెట్ తరహా సమాజం ఏర్పడాలంటే ప్రజలలో వున్న హెచ్చుతగ్గుల్ని తొలగించాలి. అనేక కారణాలవల్ల ఎగుడు దిగుడులుగావున్న యీ సమాజంలో సమతత్వం తీసుకురావాలి. అందుకు మామూలుగా సంక్షేమ కార్యక్రమాల్ని అమలు పరచేసాలాలు. పేదవర్గాల ప్రజలకు ప్రతి విషయంలోనూ ప్రత్యేక ప్రాధాన్యంఇస్తూ అభివృద్ధి కార్యక్రమాలను అమలు జరుపుతున్నప్పుడే వీటి ఫలితాలు సక్రమంగా అందరికీ అందుబాటులోకివస్తాయి. అప్పుడే తొందరగా సమసమాజాన్ని నెలకొల్పడం సాధ్యపడుతుంది."

ఆ లక్ష్యాన్ని సాధించడానికి ప్రభుత్వం స్వీకరించిన ప్రత్యేక కార్యక్రమాల్ని గురించి చెబుతూ ఆయన ఇలా అన్నారు

"ప్రభుత్వం సమాజంలోని పేదవర్గాల సంక్షేమానికి ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టి అమలుపరుస్తున్నది షెడ్యూలు కులాలకు, షెడ్యూలు జాతులకు, ఇతర వెనుకబడిన కులాలకు చెందిన విద్యార్థులకు ఉపకారవేతనాలు యివ్వడంలోనూ, వారికోసం హాస్టళ్లు నెలకొల్పడంలోనూ, ఈ వర్గాలవారికి ఇళ్ల నిర్మించియివ్వడంలోనూ వస్తుపూపేజా, డబ్బు రూపేజా వీరికి సహాయపడడంలోనూ అసలు ఉద్దేశం ఈ ఐదుగు వర్గాలవారిని ఉద్ధరించాలనే సాంఘిక ఆర్థిక రంగాలలో న్యాయం జరగడమంటే సంగతులో అనేక శతాబ్దాలుగా అణిగివున్న పేదప్రజలకు న్యాయం జరగడం అన్నమాట. అందుకే ప్రభుత్వం అమలు పరుస్తున్న యీ రకరకాల అభివృద్ధి కార్యక్రమాలు అన్నీ.

రామరాజ్యం ఆదర్శం

"మనం కన్న కలలు త్వరలోనే ఫలిస్తాయి మనం ఆశిస్తున్న సంక్షేమ రాజ్యం మన కళ్లముందు నిలుస్తుంది అదేగాంధీజీ కోరిన రామరాజ్యం. ఈ రామరాజ్యాన్ని సాధించడానికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలి ప్రతివ్యక్తికి తనకు వీలయినంతవరకు ఈ బరువును ప్రభుత్వంతోపాటు భరించాలి ఆదర్శరాజ్యంలో నిజమైన పౌరునిగా ప్రతి వ్యక్తి నిరూపించుకోవాలి. ప్రభుత్వానికి ప్రజల సహాయంలేనిదే ఏపనీతొందరగా సాధించడం కుదరదు."

"ప్రజల సానుభూతి సహాయం పొందడానికే ఇవాళ సాంఘిక సంక్షేమ దినాన్ని ప్రభుత్వం జరుపుతున్నది బలహీనవర్గాలవారి స్థితిగతులను ప్రజలకు తెలిసేటట్టుచేసి వారి శ్రేయస్సును తొలగించడానికి ప్రభుత్వం రూపొందించే కార్యక్రమాలో వాల్గొనడానికి ప్రజలను ప్రభుత్వం సంక్షేమ దినాన్ని జిల్లా స్థాయిలో తాలూకాస్థాయిలో సమితిస్థాయిలో జనవరి 19 న జరుపుతున్నది బలహీనవర్గాలవారికి ఆరోజున పట్టాలు, ఇళ్లస్థలాలు, వృత్తిపనులకు సంబంధించిన పరికరాలు మొదలైనవి అందజేసారు ఆ వర్గాల విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలో, వ్యాసరచనల్లో, ఆటపాటల్లో పోటీలు జరిపిస్తారు ఇంకా అనేక కార్యక్రమాల్ని నిర్వహిస్తారు"

"పేదన్నిది ఉద్దేశం పేదని గురించి

పార్లమెంటు సభ్యుడు శ్రీఓమ్ మెహతా హైదరాబాద్‌లోని అభిలాషిత పారిశ్రామిక ప్రదర్శనలో "లిడ్‌కాప్" స్టాలుకు ప్రారంభోత్సవం చేసిన దృశ్యం.

ఆంధ్ర గ్రామాధికారుల సమ్మెలో 43 వేల మంది పాల్గొంటున్నట్టు ప్రకటన

విజయవాడ, జనవరి 19 (పి టి ఐ)

రాష్ట్రంలో గ్రామాధికారులు 12 రోజుల నుండి జరుపుతున్న సమ్మె విజయవంతంగా సాగుతున్నదని ఆంధ్ర రాష్ట్ర గ్రామాధికారుల సంఘం ప్రధానకార్యదర్శి శ్రీ దోణా రాజు సత్యనారాయణ నిన్న ఇక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో చెప్పారు

రాష్ట్రంలో మొత్తం 47,540 మంది గ్రామాధికారులు, గ్రామోద్యోగులలో 42,875 మంది సమ్మెలో పాల్గొన్నారని ఆయన చెప్పారు.

గ్రామాధికారుల కోర్కెలలో, అదనపు పనికి అదనపు ప్రతిఫలం ముఖ్యమైనవని చెప్పారు. తమిళనాడులో అమలులో ఉన్న వేతనాల స్కేళ్ళతో సమానంగా వేతనాల స్కేళ్ళు సవరణ, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఉద్యమకాలంలో నిలిపివేసిన వేతనాల చెల్లింపు ముఖ్యమైన అంశాలు.

దీనిని ప్రతిష్టతో ముడిపెట్టకుండా గ్రామాధికారుల సహేతుకమైన కోర్కెలను అంగీకరించాలని ప్రభుత్వానికి శ్రీ సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు

గ్రామాధికారుల సమ్మె వల్ల పన్ను వసూలుకు విఘాతం కలగలేదనీ, జిల్లాలో రోజుకు సుమారు పాలగు లక్షల రూపాయల మేర పన్ను వసూలు చేస్తున్నారని మచిలీపట్నంలో అధికార వర్గాల వారు చెప్పారు

కృష్ణా జిల్లాలో గ్రామాధికారులు, గ్రామోద్యోగులు మొత్తం ఐదువేల మంది ఉన్నారు. వారిలో చాలా మంది సమ్మెలో పాల్గొంటున్నారు. ఐదారు తాలూకాలో 450 మంది గ్రామాధికారులలో నూటికి 90 మంది సమ్మె చేస్తున్నారని అధికార వర్గాల వారు తెలిపారు.

ఘంటసాల ప్రథమ వర్ధంతి

హైదరాబాద్, జనవరి 19

వంశీ ఆర్ట్స్ వారు గంటసాల ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి ఫిబ్రవరి 11 నాడు రవీంద్ర భారతిలో ఏర్పాటు చేస్తున్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు పద్మశ్రీ గంటసాలనుగూర్చి పలువురు ఎలన చిత్రకళా కారులు తాసిన వ్యాసాలుకల "అమర గాయకుడు" అనే ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తారు ఫిబ్రవరి 8 9 తేదీలలో అఖిల భారత స్థాయిలో జరిగే గాయకుల పాటల పోటీలను మంత్రి శ్రీ జలగం శ్రీరామమూర్తి ప్రారంభిస్తారు 11వ తేదీన పతకాలకు శ్రీ ఎం వాణి మురళీకృష్ణ బహుమతి ప్రదానం చేస్తారు.

"గంటసాల పాటల పోటీలో పాల్గొనటానికి వంశీ ఆర్ట్ థియేటర్స్ 1-8-702/31 శంకరమఠం పక్క హైదరాబాదు చిరునామాతో సంప్రదించవచ్చు ప్రవేశ పత్రములు జనవరి 31లోగా పంపాలని సంస్థ అధ్యక్షులు వంశీ రామరాజు ప్రకటించారు

ధర్మఉపనయనాలకోసం వెయ్యిరూపాయల విరాళం

హైదరాబాద్, జనవరి 19 (ఎ ఎన్ ఎస్)

ఫిబ్రవరి 22 23 తేదీలలో సికింద్రాబాదులో జరుగనున్న అఖిలాంధ్ర బ్రాహ్మణ మహాసభసందర్భంగా 108 ధర్మ ఉపనయనాలు చేయడానికి సుప్రీంకోర్టు న్యాయవాది శ్రీ వల్లూరి వెంకటేశ్వరరావు 1000 రూపాయలు విరాళం ప్రకటించారు.

రేవుల ఆధునికీకరణకు పదకాల అమలు

న్యూఢిల్లి, జనవరి 19

నౌకామార్గంగా రవాణా అభివృద్ధి పరచడానికి గాను వివిధ రేవులవద్ద ఇతోధిక సౌకర్యాలు కల్పించడానికి పథకాలు అమలు జరుగుతాయి. ప్రధానమైన రేవులను ఆధునికీకరిస్తారు.

మనదేశంలో తూర్పు, పశ్చిమ కోస్తా ప్రాంతాలలో పది ప్రధాన రేవులుఉన్నాయి 6,700 కిలో మీటర్ల నిడివిగల తీరరేఖ పొడుగూతా అక్కడక్కడమరో 170దిన్నెరంగా రేవులు కూడా ఉన్నాయి. ప్రధాన రేవుల నిర్వహణ బాధ్యతలు కేంద్ర ప్రభుత్వానివి చిన్నరేవుల బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదే అయినా అవసరమైనప్పుడు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు రుణాలు ఇస్తూ ఉన్నది.

భారీ నౌకలు రాకపోకలకు రేవులు అనువుగా ఉండాలంటే రేవులను ఆధునికీకరించడం అవసరం, ఇందుకోసం ఎన్నో బొటర్ హార్బర్లను నిర్మించ వలసి వున్నది. పెద్దనౌకలు నిలువడానికి వీలుగా రేవులలోతును పెంచవలసి వుంటుంది. భారతదేశం 75 భారీ నౌకల కోసం ఇప్పటికే ఆర్డరు ఇచ్చి వున్నది కాబట్టి రేవులలో ఈ సౌకర్యాలు కల్పించడం చాలా అవసరం సరుకులను నౌకలకు ఎత్తడానికి, నౌకల నుండి దింపడానికి రేవులలో ఆధునిక యంత్రాలను ఏర్పాటు చెయ్యడం కూడా అవసరమే. రేవుల ద్వారా మన వాణిజ్యం ప్రస్తుత ప్రణాళికాకాలంనాటికి పదికోట్ల టన్నులకు పెరుగుతుందని అనుకొంటున్నారు. కాబట్టి ఇంతపెద్ద ఎత్తున సరుకుల రవాణా జరిగేదుకు వీలుగా రేవులలో విస్తరణ కార్యక్రమం చేపట్ట వలసి వున్నది. కనీసం అయిదుకోట్ల టన్నుల సరుకుల రవాణాను నిర్వహించగలిగాలన్నా కోటి 45 లక్షల జి ఆర్. టి ఐదువుగల నౌకలు అవసరం అవుతాయి ప్రస్తుత ప్రణాళిక కాలంలో 86 లక్షల జి ఆర్. టి ఐదువుగల నౌకలను సిద్ధం చేసుకోవాలనీ, మరో పదిలక్షల టన్నుల జి. ఆర్. టి. ఐదువుగల నౌకలకు ఆర్డరు ఇవ్వాలని లక్ష్యం పెట్టుకొన్నారు ఇందులో 8,60,000 జి. ఆర్.టి ఐదువుగల పెద్ద నౌకలు, 13 లక్షల 70 వేల జి. ఆర్.టి ఐదువుగల టాంకర్లు వుంటాయి ఈ భారీ నౌకల రాకపోకలకు అనువుగా వుండేందుకు రేవులలో విస్తరణ కార్యక్రమం చేపట్టడం, నౌకలు నిలువడానికి వీలుగా రేవుల లోతును పెంచడం చాలా అవసరం.

దేశంలోని ప్రధాన రేవుల అభివృద్ధి నిమిత్తం వాటిగల ప్రణాళిక కాలానికి ముందు సంవత్సరాలలో రూ. 253 కోట్ల 59 లక్షలు ఖర్చు పెట్టారు వాటిగల ప్రణాళికలో ఇందుకోసం కేటాయించిన మొత్తం రూ. 280 కోట్లు. కాగా రూ289 కోట్ల 9 లక్షలు ఖర్చు పెట్టడం జరిగింది. ప్రస్తుత సంవత్సరం నివంబరుతో ముగిసిన ఎనిమిది నెలలో ప్రధాన రేవుల ద్వారా 410 కోట్ల 19 లక్షల టన్నుల సరుకుల రవాణా అయ్యాయి.

సరుకుల రవాణాకు భారీ నౌకలను వుపయోగించడంవల్ల రవాణాఖర్చు ఇతర ఖర్చులు బాగా తగుతాయి దేశంలోని రేవులలో ఒక్కటికూడా భారీ నౌకల రాకపోకలకు అనువుగా లేదు. ఇందువల్ల మన్దాసు, విశాఖపట్టణాలలో బొటర్ హార్బర్లు నిర్మించడం జరుగుతున్నది

బొటర్ హార్బర నిర్మాణం

విశాఖపట్టణంలోని బొటర్ హార్బర్ ఒకటి నిర్మాణంలో ఉన్నది. ప్రారంభంలో ఈబొటర్ హార్బర్ ఇనిశాలు రేవు వేసే డి డబ్బు టన్నుల బరువుగల నౌకల రాకపోకలకు వీలుగా ఉంటుంది. అయితే రేవు దశలో ఈహార్బర్ 2లక్షల డి డబ్బు టన్నుల వరకు బరువుగల నౌకలను రాకపోకలను నిర్వహించగలుగుతుంది. ఇనిశాలను నౌకలకు ఎత్తడంలోనూ దింపడంలోనూ ఉపయుక్తమయ్యే ఆధునిక యంత్రాలను ఈహార్బర్‌లో నెలకొల్పుతారు

హాల్దియాలో డాక్ సరుకులను ఎత్తడానికి, దింపడానికి నౌకలను అపేబెర్థు ప్రాతకు ఒకటి నిర్మాణంలో వున్నది. ఇందులో ఆరు నౌకలు నిలువడానికి ఏర్పాటు వుంటాయి.

విశాఖపట్టణంలోని బొటర్ హార్బరు హాల్దియాలోని డాక్ ప్రాజెక్టు పనుతనంని త్వరలో వుపయోగానికి సిద్ధంఅవుతాయి కానున్నాయి. కాండా రేవులో ఇసుక మేటను తొలగించే పని పూర్తయింది. మార్మగోవా రేవులో నౌకలను నిలిపి, వాటికి ఖనిజాన్ని ఎత్తడానికి, వాటినుంచి ఖనిజాన్ని దింపడానికి ఒక 'బెర్థు'ను నిర్మించాలని వుద్దేశిస్తున్నారు. సంవత్సరానికి 8లక్షల టన్నుల బరువుగల ముడి ఇనుము రవాణాకు అనువుగా పరదీప్ రేవును అభివృద్ధి చేశారు. వచ్చే యాభయ్యేళ్లలో సరుకుల రవాణాలో ఏర్పడే పెరుగుదలను దృష్టిలో ఉంచుకొని బొంబాయి రేవును అభివృద్ధి చేసేందుకు ఒక భారీ పథకం సిద్ధమైంది ఈ పథకం తాలూకు నివేదిక పరిశీలనలో ఉన్నది. బొంబాయి రేవుకు అనుబంధంగా ఒక చిన్న రేవును నిర్మించాలని బొంబాయి రేవు యాజమాన్యం ఉద్దేశిస్తున్నది ఈ ప్రతిపాదన పరిశీలనలో ఉన్నది.

మాదన్నపేట ఆర్యసమాజ ఎన్నికలు

హైదరాబాద్, జనవరి 19

మాదన్నపేట ఆర్యసమాజ అధ్యక్షులుగా శ్రీ కె పురుషోత్తమరెడ్డి ఉపాధ్యక్షులుగా శ్రీ నాగభూషణం, కార్యదర్శిగా శ్రీ ఎస్. రాజేశ్వర్, సంయుక్త కార్యదర్శిగా శ్రీ ప్రభాకరరెడ్డి ఎన్నికైనారు.

ఇరాక్-భారత దేశాల మధ్య సమస్యా సంబంధాల ఇతోధిక అభివృద్ధి

విప్లవ పాలకమండలి ఉపాధ్యక్షుడు సాదమ్ హుసేన్‌తో ప్రధాని గాంధీ చర్చలు

బాగ్దాద్, జనవరి 19 (పి టి ఐ.)

ఇరాక్ విప్లవ పాలకమండలి వుపాధ్యక్షుడు శ్రీ సాదమ్ హుసేన్‌తో జరిపిన చర్చలు చాలా ప్రయోజనకరమైనవని ఇరాక్‌తో సంబంధాలకు భారతదేశం ఎంతో ప్రాధాన్యత యిస్తున్నదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ పేర్కొన్నారు.

వుభయదేశాల అధినేతలు సుమారు 90 నిముషాలసేపు సమాలోచనలు సాగించారు

ఆతర్వాత వుభయ దేశాల ప్రతినిధి వర్గాలు 30 నిముషాలసేపు సమావేశమై ఆర్థిక, సాంకేతిక, వాణిజ్య సహకారాన్ని గురించి ఆలోచించడానికి ఒకటి, రాజకీయ వ్యవహారాలను గురించి చర్చలు జరిపి సంయుక్త ప్రకటనను రూపొందించడానికి ఒకటి-రెండు వుమ్మడి అధ్యయనబృందాల నేర్పాటుచేశారు

రెండు బృందాలూ ఇరాక్ సమావేశమై వుభయ ప్రభుత్వాధినేతలకూ రేపు నివేదికలు సమర్పిస్తారు.

శ్రీమతి గాంధీ ఇరాక్ పర్యటనకు ప్రత్యేక ప్రాధాన్యం కలదని ఇరాక్ వుపాధ్యక్షుడు సాదమ్‌హుసేన్ అన్నారు.

అనేక ప్రదేశాలలో త్వరితగతిని మార్పులు వస్తున్నాయి. ఎక్కడ ఏంజరుగుతున్నదో తెలుసుకోవాలి అని ఆయన అన్నారు.

భారత-ఇరాక్ దేశాల సంబంధాలు చాలా సంగ్రహపరికరంగా అభివృద్ధి చెందుతున్నాయని వున్నతస్థాయి ప్రతినిధివర్గాల రాకపోకలు ప్రారంభమైనప్పటి నుండి సంబంధాలు బాగా అభివృద్ధి చెందినాయని ఆయన చెప్పారు.

కమరు సరవరా విషయంలో అవగాహనను ప్రదర్శించిన మొదటి దేశం ఇరాక్ అని వుభయ దేశాల మధ్య సంబంధాలు ఇంకా అభివృద్ధిచెందాలని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ తమ సమాధాన ప్రసంగంలో అన్నారు.

ఈ సందర్భంలో వస్తున్న నూతన పరిణామాల దృష్ట్యా పరస్పరం సమాలోచనలు జరుపుకొని నిర్ణయాలకురావడం అవసరమని ఆమె అన్నారు. అంతర్జాతీయ సమస్యలపై సైద్ధాంతిక అభివృద్ధి వ్యవహారాలపై చర్చలు జరుపుకొన్నామని భారత ప్రధాని తెలియజేశారు.

ఇరాక్ వుపాధ్యక్షుడు శ్రీ సాదమ్ గత మార్చి మాసంలో ఇండియాకు వచ్చినప్పటి నుండి వుభయదేశాల మధ్య సంబంధాలు చాలావరకు మెరుగుపడ్డాయని ఆమె అన్నారు.

ప్రధాని శ్రీమతి గాంధీ ఇరాక్‌లోని సుప్రసిద్ధ నగరాలను సందర్శిస్తారు.

హజారీబాగ్ సహకార బ్యాంకు ధనం 120 వేల దోపిడి

ధన్‌బాద్, జనవరి 19

తొకారో ఉక్కు పట్టణం వద్ద హజారీబాగ్ కేంద్రసహకార బ్యాంకుదనం ఒకలక్ష ఇరవై వేల రూపాయలను సాయుధులైన దొపిడి దొంగలు నేడు దోచుకున్నారు.

కేంద్ర సహకార బ్యాంక్ మేనేజరు దర్వాజ్ వద్ద తొకారోలోని స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియాకు వచ్చి పైమెట్లాన్ తీసుకొని బ్యాంకు బయటికి రాగానే నలుగురు సాయుధులు వారిని పిలుచుకొని వెళ్ళి దర్వాజ్‌ను లోపల వేశారు వాళ్ళు మేనేజరు మీద కూడా కాల్పులు జరిపారు ఆయన దేహం నుంచి క్యాష్‌బ్యాగ్‌ను లాగుకొని తమ కోసం సిద్ధంగా ఉన్నకారులో ఎక్కి పారిపోయారు

తీవ్రమైన పరిస్థితిలో ఉన్న మేనేజరును తొకారో ఆస్పత్రిలో చేర్చారు.

పోలీసులు సరిహద్దును సీల్ చేశారు, దోపుడు పట్టుకొనడానికి ప్రయత్నిస్తున్నారు. వారి జాడ తెలిసిన వారికి వెయ్యి రూపాయల నగదు బహుమతిని ఇస్తామని ప్రకటించారు.

పత్రికలకు స్వేచ్ఛలేదనే వాదంపై కేంద్ర మంత్రి దీక్షిత్ ఖండన

న్యూఢిల్లి, జనవరి 19 (పిటిఐ)

మనదేశంలో పత్రికలకు స్వేచ్ఛలేదనే ఆరోపణను కేంద్రమంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ నిన్న ఇక్కడ ఖండించారు

ఈ దేశంలో పత్రికలకు ఉన్నంత స్వేచ్ఛ మరే ప్రజాస్వామ్యంలోనూ లేదని కూడా ఆయన అన్నారు.

యదార్థ విషయాలను ఉన్నవి ఉన్నట్టు ప్రకటించి, వ్యాఖ్యలుమటుకు స్వేచ్ఛగా చేయవచ్చుననే సిద్ధాంతాన్ని కొన్ని పత్రికలు అనుసరిస్తున్నట్టు కనిపించడంలేదని ఆయన అన్నారు.

మందమర్రి, రామకృష్ణాపురం గనుల్లో ప్రమాదాలు

ఐదుగురి మరణం; ఒకరికి గాయాలు

మందమర్రి, జనవరి 19

కాగజ్‌నగర్ అని మొదటి ఇంక్లయిన్‌లో ఐదవల ఒకరోజు రాత్రివేళ పైకప్పు కూలినందువల్ల నలుగురు కార్మికులు అక్కడికక్కడే మరణించారు

రామకృష్ణాపురం గనిలోకూడా పైకప్పు కూలినందువల్ల ఒక కార్మికుడు వెంటనే మరణించాడు మరొకార్మికుడు తీవ్రంగా గాయపడ్డాడు

కరీంనగర్ జిల్లా వీరశైవ సంఘం

కరీంనగర్, జనవరి 18

కరీంనగర్ జిల్లా వీరశైవ సంఘానికి ఈ దిగువ వారు ఎన్నికయ్యారు

అధ్యక్షులు శ్రీ ఉమాశంకర్, అధ్యక్షులు ఉపాధ్యక్షులు శ్రీ గణపాచారి రామయ్య శ్రీ గురుపాదం. కార్యదర్శి ఆర్. శ్రీధర్, సహాయ కార్యదర్శులు యస్ రామయ్య పతెయ్య కోశాధికారి యం. భద్రయ్య.

బ్రెజ్నేవ్ త్వరలో పదవీ బాధ్యతలను నిర్వహించనున్నట్టువార్త

మాస్కో, జనవరి 19 (పి.టి.ఐ)

అనారోగ్య కారణంగా పై లపు తీసుకున్న లియోనిడ్ బ్రెజ్నేవ్ త్వరలో పదవీ బాధ్యతలను చేపట్టగలరని అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తున్నది

బ్రెజ్నేవ్ శీఘ్రగతిన ఆరోగ్యాన్ని పుంజుకుంటున్నారు. మాస్కోకు సమీపంలోనే బ్రెజ్నేవ్ విశ్రాంతి తీసుకుంటున్నారని తమ కార్యకలాపాలను పూర్తి ఆరోగ్యంగా వున్నప్పటివలెకాకుండా కొంత తక్కువగా నిర్వర్తిస్తున్నారని ఈ వర్గాలు తెలుపుతున్నాయి.

బ్రెజ్నేవ్ త్వరలో తమ పూర్ణ బాధ్యతలను నిర్వహించనుండటమే కాకుండా రోజులలో బహిరంగ కార్యక్రమాలలో కూడా పాల్గొనగలరని ఈ వర్గాలు సూచిస్తున్నాయి.

25నుండి గోలకొండ సిగరెట్ ఫ్యాక్టరీ కార్మికులకోర్కెలవారం

హైదరాబాద్, జనవరి 19

ఈనెల 25నుండి 'కోర్కెల వారాన్ని' పాటించడానికి గోలకొండ సిగరెట్ ఫ్యాక్టరీ కార్మికసంఘం నిర్ణయించింది సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ సయ్యద్ అహ్మద్ నేడిక్కడ పత్రికలతో ఈ విషయం తెలియజేస్తూ అవసరమైతే ఫ్యాక్టరీముందు నిరాహారదీక్ష సహా సామాన్య యజమాన్యాన్ని హెచ్చరించారు

ఈ విషయంలో వెంటనే జోక్యం కలిగించుకొని కార్మికుల న్యాయసమ్మతమైన కోర్కెల పరిష్కారానికి దగ్గరగా గైకొనే విధంగా యాజమాన్యాన్ని ఆదేశించాలని సంగార్యదుడు శ్రీ ఎస్ ఆర్. మల్లేశ్ సలహాదారు శాసనసభ్యుడు శ్రీ జి ఈశ్వర్ కార్మికమంత్రి శ్రీ అంజయ్యను ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావును అభ్యర్థించారు.

జీతాలు పెంచాలని తాత్కాలిక కూలీ ఉద్యోగాలు క్రమబద్ధం చేయాలని సంగానికి పరిగణన లభించవలసిందని కార్మికులు కోరుతున్నారు.

కుత్బుల్లాపూర్ శివాలయం ధర్మకర్తల సంఘం

హైదరాబాద్ జనవరి 19

నగర శివారులోగల కుత్బుల్లాపూర్ గ్రామంలోని శివాలయధర్మకర్తల సంఘానికి ఈ క్రిందివారు సభ్యులుగా ఎన్నికైనారు.

శ్రీయుతులు బి. కృష్ణమూర్తి (అధ్యక్షుడు) కె ఎం. పాండు, బి పాపయ్యగౌడ్, ఎన్, లింగంగౌడ్, సి నరసింహులు (సభ్యులు)

ధర్మకర్తల సంఘం నేడు సమావేశమై శ్రీ బి కృష్ణమూర్తి అధ్యక్షతన ఈ క్రింది వారితో ఒక ఉప సంఘాన్ని ఏర్పాటు చేసారు శ్రీయుతులు సి ఏ మధుసూదన్ రావు కె సుధాకర్ జి బలవంతరెడ్డి (ఉపాధ్యక్షుడు)

ఉగాది నాటికపోటీలు

పాల్వంచ, జనవరి 19

విద్యుత్ కళాభారతి, పాల్వంచశాఖ తృతీయ వార్షికోత్సవ సందర్భమునరాక్షస నామ సంవత్సర ఉగాది తెలుగు నాటిక, ఏకపాత్రాభినయ పోటీలు. ఏ పియలు 12,13,14,15 తేదీలలో జరుగుతాయి ఈ పోటీలలో వృత్తిపరమైన నాటక సంస్థలు, ప్రవాసాంధ్ర నాటకసంస్థలనుండి వ్రాయవలసిన 20వ తేదీలోపల దరఖాస్తులు స్వీకరిస్తారు.

వివరములు ప్రవేశపత్రములు పి వి రామశాస్త్రి ప్రధాన కార్యదర్శి, విద్యుత్ కళాభారతి త్వార్టరు నెం బి ఏ ఇ 16పోస్టు పాల్వంచ జిల్లా ఖమ్మం చిరునామానుండి పొందవచ్చు

తిరుమలతిరుపతిదేవస్థానం, తిరుపతి

రెండరు గడువు తేదీ పొడిగింపు ప్రకటన

ఆర్. టి సి నెం. 17/ఇ ఇ I / 1974.75 తేది 9-12-1974లో రెండరు నెం. 162 మరియు 163 లో ప్రచురించిన తిరుమలలో ఎలక్ట్రిక్ ఎంక్వయిరీ ఆఫీసు దగ్గర పెట్రోలు పంపుల్ని సమకూర్చుట మరియు తరుమలలో రామకొరంటోటవద్ద లెవెల్ పంపుల్ని నిర్మించు పనులకు దరఖాస్తు స్వీకరించేగడువు తేది 9-1-1975 నుండి 20-1-1975 తేది వరకు పొడిగింపబడినది ఆసక్తిగల దరఖాస్తుదారులు, రెండరు డాక్యుమెంట్లను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు-I టి టి డి తిరుమల కార్యాలయంనుండి 25-1-1975 నుండి 29-1-1975 తేదివరకు పనివేళలో నిర్ణీత ఖరీదును చెల్లించి పొందవచ్చును.

సం/- ఆర్. వి. గరాజు
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ తరపున

త్వరపడుడు

ముందుగ్గాసు దోర్పుగలిగి 3 1/2 × 7 1/2 × 1 1/4 సెంటీగల అలమారులు అందరు దుకాణ దారులకు లైబ్రరీ వగైరాలకు పనికివచ్చును పంపుడు వారు 72493వ ఫోను చేయుడు

(R-5548)

కొత్త డిజైను ఆభరణాలు
22 క్యారట్ బంగారం
అమ్మకం కొనుగోలు తాకట్టు
సూరజ్ భాన్ అండ్ కంపెనీ
గుల్జార్ హౌస్, హైదరాబాదు
ఫోన్ : 42714
తోటి సంస్థ :
గణేశ్ అండ్ కంపెనీ
ఆబిడ్‌రోడ్, హైదరాబాదు
ఫోన్ : 32861

(Khan & Sons)

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

(లైఫ్ ఇన్సూరెన్స్ 1956వ చట్టం ప్రకారం స్థాపింపబడినది)

హైదరాబాదు డివిజనల్ కార్యాలయము

శ్రీ ఏలా విశ్వనాథమ్, బి.ఇ.సి డివిజనల్ మేనేజరు ఆఫీసు సర్వీస్ సెక్షన్, సికింద్రాబాద్, కామారెడ్డి (నిజామాబాద్ జిల్లా) గారి జీవితంపై మాచే ఇవ్వబడిన జీవిత బీమా పాలసీ నెం 12644700 పోయినదని తెలియచర్చినది. ఈ తేదీనుండి ఒక నెలలోగా అసలైనపాలసీ మాకు చేరనియెడల డూప్లికేట్ పాలసీ ఇవ్వబడును.

సం/- కె వి వై శాస్త్రి
డివిజనల్ మేనేజర్
ప్రదేశం: హైదరాబాదు
తేదీ: 20-1-1975

(R-6605)

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కార్యాలయము
డివిజన్ నెం III స్పెషల్ సర్కిల్, వర్క్స్
ఎం సి హెచ్ సర్దారమహల్, దర్బార్
హైదరాబాద్-2.

టెండరు ప్రకటన

నెం. 2048/డి బి/డి III/ ఫ్లడ్స్ 74

తేది 9-1-1974

దిగువ తెల్పిన పనులకు పి డబ్ల్యు డి. మరియు సి పి. డబ్ల్యు డి. ఎం. ఇ. ఎస్ లు మరియు సంబంధించిన శాఖల, ఎం. సి. హెచ్, లలో అర్హత కలిగిన కంట్రాక్టర్ల నుండి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, డివిజన్ నెం III స్పెషల్ సర్కిల్ వర్క్స్, ఎం. సి. హెచ్, దరిదే సీలువేయబడిన టెండర్లు ఈ కార్యాలయమునకు 27-1-75 తేది సాయంత్రం 4.00 గంటల్లోగా చేరునట్లుగా కోరబడుచున్నవి టెండర్లు అదే రోజున సాయంత్రం 4.30 గంటలకు (బి. ఎస్. టి) తెరువబడును టెండరర్లు ప్రతి టెండరులు హాజరగుటకు అనుమతి నీయబడినది.

క్ర సం	పని పేరు	కాంట్రాక్టు స్వభావం	టెండరు డాక్యుమెంటు ఖరీదు	పని పూర్తి చేయుటకు కాలం	టెండరు గడువు
1.	నల్లకుంటలో iv టైపు కలిగిన సి హెచ్: 4.00 నుండి సి హెచ్ 10.00 వరకు డ్రైవ్ ఆర్. సి సి రోడ్ పై బిట్యుమెన్ కోటింగ్ ఏర్పాటులో సి ఆర్ ఎన్ మాసరీ (కవరు) స్టామ్ వాటర్ డ్రెన్ నిర్మాణం	ఎల్ ఎన్ డు	15.45 డు	200/-	ఒకనెల

గమనిక - 1. ముందుగనే ఎం సి హెచ్‌లో రిజిస్టరు కానట్టి కంట్రాక్టరు టెండరు వేయడానికి వీలేదు. టెండరు వేసే ముందు అనవాయితీలన్నిటిని స్వకీయంగా పూర్తిచేసి తమ తాము రిజిస్టరువ్వాలి

2. టెండరు డాక్యుమెంటు ఖరీదును ఎం సి హెచ్ డివిజన్ స్పెషల్ ఆఫీసర్, ఎం సి హెచ్ భాగాకు హెడ్ ఆఫ్ III-8 కు చలించి సదరు టెండరు డాక్యుమెంటుకు పేర్కొన్న ధరాసుతో జతపర్చి పంపాలి టెండర్ షెడ్యూలుఖరీదు సేల్ట్యాక్స్‌తోసహా మరియు పోస్టేజిఖర్చుల మినహా పేర్కొనబడినది. రోజు మనియార్డరు మరియు చెక్కులు అంగీకరించబడవు.

3. ఎటి పరిస్థితులలోనూ టెండరు డాక్యుమెంట్లు తిరిగి వాపసుకివ్వబడవు

4. పై టెండరు డాక్యుమెంట్లకు దరఖాస్తులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు డివిజన్ నెం III స్పెషల్ సర్కిల్ వర్క్స్ ఎంసిహెచ్‌కు 21-1-1975 తేదీలోగా చేరునట్లు పంపాలి మరియు అతేదీ తరువాత వచ్చినవి పరిశీలింపబడవు.

5. ప్లానులు మరియు స్పెసిఫికేషనతోసహా టెండరు డాక్యుమెంటును ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కార్యాలయ డివిజన్ నెం III స్పెషల్ సర్కిల్ వర్క్స్ ఎంసిహెచ్, సర్దార్ మహల్, దర్బార్ దగ్గర, హైదరాబాదు-500002

సిరిసిల్ల గ్రామాలకు వంతులవారీ పద్ధతిపై విద్యుచ్ఛక్తి సరఫరా

కరీంనగర్, జనవరి 19 (పి. స.)

సిరిసిల్ల విద్యుచ్ఛక్తి సరఫరా సహకార సంఘం తమ వినియోగదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల దృష్ట్యా విద్యుత్ సరఫరాకు వంతులవారీ పద్ధతిని ప్రవేశపెట్టారు.

ప్రాజెక్టు ఎలక్ట్రికల్ ఇంజనీర్ శ్రీ జి రాజలింగం ఈ వివరాలను పత్రికా విలేకరులకు తెలియజేస్తూ తమ సంఘం పరిధిలోని గ్రామాలను కొన్ని గ్రూపులుగా విభజించామని చెప్పారు.

బస్తర్ జిల్లాలో పుష్కలంగా ఆహార ధాన్యాల ఉత్పత్తి

జగదల్‌పూర్, జనవరి 19 (పి. స.)

బస్తర్ జిల్లా తరుకరవును గురి అవుతున్న ప్రాంతమైనా ఈఏడాది 86 లక్షల టన్నుల ధాన్యాన్ని పండించి మిగులు ప్రాంతంగా పేరు తెచ్చుకొంది

బస్తర్ జిల్లా కలెక్టర్ శ్రీ పతాపబెజాల్ పాండుస్వామి సమాచార్ పత్రికకు ఇచ్చిన ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో ఈవివరాలను వెల్లడించారు జిలాలో స్వ ఉపయోగం నిమిత్తం 2.6 లక్షల టన్నులు కర్చయినా లక్ష టన్నుల మిగులుగలదని చెప్పారు

ఈఏడాది ధాన్యసేకరణ లక్ష్యం 12000 టన్నులని అదికూడా బహిరంగ వేలంలో కొనుగోలు చేస్తామని, క్వింటాలుకు రూ. 80లు చొప్పున కొనుగోలు చేయడానికి మధ్య ప్రదేశ్ సహకారంమార్కెటింగ్ ఫెడరేషన్ కిసాన్ రైస్ మిల్స్‌వారిని ఏజంట్లుగా నియమించామని ఆయన చెప్పారు.

లెవీధాన్యం గురించి పసావిసూ అయిన సేద్యపు పారమ్‌లనుండి సేకరిస్తామని ఈ లక్ష్యం 8000 టన్నులని నిర్ధారి చినా మూలబట్టి 17000టన్నులకూడా వసూలు చేసే అవకాశం ఉందని ఆయన చెప్పారు.

కరుణకల్ప సంచయం నూతన కార్యవర్గం

నల్లగొండ, జనవరి 19

నల్లగొండజిలాలోని సేరద కరుణాకల్ప సంచయము సర్వసభ్య సమావేశము శ్రీపి మాంయ్య అధ్యక్షతన జరిగినది.

సమావేశంలో జరిగిన ఎన్నికలలో ఈ క్రిందివారు ఏకగ్రీవముగా ఎన్నికైనారు.

శ్రీవి. మాంయ్య అధ్యక్షులు: శ్రీయం. పుల్లయ్య, కార్యదర్శి. శ్రీ వి. యాదగిరి. కోశాధిపతి: శ్రీ గంజి సత్యయ్య, దెరెక్టరీ: శ్రీ పి. యాదగిరి దెరెక్టర్ శ్రీ ఆర్. వెంకటేశం, గ్రంథాలయ కార్యదర్శి: శ్రీ యం. వాసుదేవ్, సాంస్కృతిక కార్యదర్శి.

నాగర్ కర్నూల్ విశ్వకర్మ పరిషత్తు

నాగర్ కర్నూల్, జనవరి 19

సంక్రాంతి శుభ సమయమున నాగర్ కర్నూలువారు స్థానిక పంచాయతి వంతియుల 60 మంది వకీల్ శ్రీ బ్రహ్మయ్యగారి అధ్యక్షతన సమావేశము వచ్చే మాఘ శుద్ధ తదియాదశినాడు విశ్వకర్మ జయంతి ఉత్సవాలు జరుపుటకు నిశ్చయించారు

శ్రీ కె లక్ష్మీపతి శ్రీ శ లింగమూర్తి, వంగీయుల మహబూబ్‌నగర్ విశ్వకర్మ యువజన సంఘ కోశాధికారి అడిగినందు ప్రసంగించారు శ్రీ సు బ్రహ్మణ్యం దన్యవాదములతో సభ ముగిసెను

విశ్వకర్మ జయంత్యుత్సవమునకు ప్రధాన పర్యవేక్షకుడుగా శ్రీ వీరశేఖరం దెరెక్టరుగా ఈ నాగరత్నం, కె ఎల్. గారి అధ్యక్షులుగా శ్రీ బ్రహ్మయ్య వకీలు ఉపాధ్యక్షులుగా శ్రీ చింతపల్లి మురారి కార్యదర్శిగా శ్రీ కె దిన్నయ్య (ఎంపిటిసి సర్పంచ్) ఉప కార్యదర్శిగా శ్రీ మందడి విశ్వనాథం కోశాధికారి శ్రీ బి బాలయ్య సలహాదారుగా శ్రీ కె పిలలాయి లింగమూర్తి ఎన్నుకొనబడినారు.

'మదురాఫ్యాబిక్స్' షోరూం రాష్ట్రపతిరోడ్‌కు మార్పు

హైదరాబాదు, జనవరి 19

'మదురా ఫ్యాబిక్స్' దుకాణాన్ని సికింద్రాబాదులోని రాష్ట్రపతిరోడ్‌కు నిన్న మార్చారు

దేశంలో ఇలాంటి షోరూములు మొత్తం ఎనిమిది ఉన్నాయి మదురై, గుంటూర్, కోయంబత్తూర్ కొచ్చిన్ తిరుచి మద్రాస్, తూ. కాయిలో, సికింద్రాబాద్‌లో ఇవి ఉన్నాయి

నిన్న సికింద్రాబాద్ షోరూము కు వచ్చిన బట్టల నమూనాలు అతిథి సమూలకు షోరూం మేనేజర్ శ్రీ ఎస్ పి అరసు, అసిస్టెంట్ మేనేజర్ శ్రీ ఎన్. నిదంబరం, అసిస్టెంట్ సేల్స్‌మేనేజర్ శ్రీరామకృష్ణ స్వాగతం చెప్పారు.

వ్యవసాయ శాస్త్రజ్ఞులకు బహుమతుల ప్రదానం

న్యూఢిల్లీ, జనవరి 19 (పి.టి.ఐ)

వ్యవసాయ శాస్త్ర విజ్ఞానంలో ఉత్తమ పరిశోధనా కృషికి చేసిన శాస్త్రజ్ఞులకు కేంద్ర వ్యవసాయమంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్ నిన్న బహుమతులు పంచిపెట్టారు

పశువాళ్ళదుల క్షేమశాస్త్ర పరిశోధనలకు గాను డాక్టర్ బి ఉమాపతిరావుకు జవహర్‌లాల్ నెహ్రూ అవార్డు లభించింది. ఇంతకు ముందు వ్యవసాయ విజ్ఞాన శాస్త్రంలో పరిశోధనలు చేసిన మరికొందరు శాస్త్రజ్ఞులకు కూడా కేంద్రమంత్రి బహుమతులను అందజేశారు.

25 శతాబ్దాల నాటి గ్రీకు లిపి

మాస్కో, జనవరి 19

లెనిన్‌గ్రాడ్ హెర్మిటేజ్‌లో పనిచేసే పురాతత్వశాస్త్రజ్ఞులు 2500 సంవత్సరాల క్రిందట ప్రాచీన గ్రీకు సీసపు రేకు తుదను విప్పి, పునరుద్ధరించారని "సోవియట్ లెస్కయా ఇండస్ట్రియా" అనే సోవియట్ పత్రిక తెలియజేసింది ఈ సీసపు రేకు చుట్ట దీర్ఘపరుచబడి ముక్కలుగా ఒక చిన్న డబ్బాలో భద్రపరచబడి ఉన్నదని అభిప్రాయం ప్రకారం నక్కగా కాపాడబడిన ఒక అత్యంత ప్రాచీనమైన వస్తువు దానిపైన ప్రాచీన గ్రీకు లిపిలో ఏదో వ్రాయబడి ఉంది.

గౌడ పత్రిక సంపాదక వర్గ పునర్ వ్యవస్థీకరణ

హైదరాబాద్, జనవరి 19

వరంగల్‌మండి వెలువడు గౌడ పత్రిక (మాసపత్రిక) కు పదుగురి సంపాదకులు, గౌడపితామహుడు శ్రీ కె. శాస్త్రి గారు ఈదిగువ పేర్కొనిన వారిని సంపాదక వర్గముగా నియమించారు.

శ్రీయుతులు మాసాంధ్ర రామాగౌడు, వేముల పకాశంగౌడు, నిమ్మల అర్జున గౌడు, వెలుకు ఉపయ్యగౌడు

ఇటీవల హైదరాబాద్‌గౌడ హాస్టల్‌లో జరిగిన గౌడ పత్రికయిత సమావేశ సందర్భమున పై నిర్ణయము గైకొన్నారు.

బరోడాబ్యాంకు నూతన సేవా విభాగానికి నేడు ప్రారంభోత్సవం

హైదరాబాద్, జనవరి 19

హైదరాబాద్‌లోని బరోడాబ్యాంకులో బహుముఖ సేవాసంస్థ విభాగాన్ని (మర్చెంట్ సర్వీస్ ఎజెన్సీ) ఏర్పాటుచేశారు రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ పి జనార్దన్ రెడ్డి ఈ సంస్థకు ప్రారంభోత్సవం చేస్తారు

బ్యాంకుల జాతీయీకరణ ముఖ్యోద్దేశ్యం కొత్తరకం పారిశ్రామిక నేతలను ప్రోత్సాహించడం ద్వారా దేశంలో నిరుద్యోగసమస్య నివారణకు బ్యాంకులు జాతీయీకరించి తోడ్పడుతున్నాయి జాతీయమైన బ్యాంకులలో ఒకటైన బరోడాబ్యాంకు ఈ విషయంలో మరింతముందడుగు వేసినది

అయితే ఏదోన్నం చేసుకోవాలనే వారు మామూలుగా బ్యాంకులకు వెళ్ళి సులభాసంగా రుణాలు తీసుకోలేరన్న భావాన్ని బరోడాబ్యాంకు గుర్తించినది అందుకనే అలాంటివారికోసమే బహుముఖ సేవా సంస్థను ఏర్పాటుచేసినది

దర్జీవారు, చెప్పులుకుట్టేవారు, రజకులు కూరగాయలు అమ్ముకునేవారు, బూట్ పాలిష్ చేసుకునేవారు, రిక్షాతొక్కేవారు తదితరం 21రకాల వృత్తిపనివారలకు ఈసంస్థ నిన్నమొత్తంలో ఆర్థికసహాయం అందజేసుంది అందుకు తరువాత.. వాయిదాలని ఈ వృత్తిపనివారలు సులభాసంగా రుణాలుతీసుకోవడానికై సిబంధనలను సులభతరం చేసున్నారు.

1972 ఏప్రిల్‌లో తొలిసారిగా తొంభయిలో ఈ బహుముఖ సేవాసంస్థను ఏర్పాటుచేసారు. విదేశాలలో తొలిసారిగా మారిషస్‌లో 1973 నవంబర్‌లో దీన్ని నెలకొల్పారు.

1973 సంవత్సరాంతంవరకు ఇలాంటి బడుగువర్గాల మొత్తం 21వేల 658మందికి ఒకకోటి ఎనిమిదిలక్షల రూపాయలమేర రుణాలను అందజేసాయి. సగటున ఒక్కొక్కరికి 740 రూపాయలమేర ఆర్థిక సహాయం అందించినది.

కొడిమియాలగ్రామంలో ఆటలపోటీలు

కరీంనగర్, జనవరి 19

జగిత్యాల రెవెన్యూడివిజన్‌స్థాయి ఆటలపోటీలు కొడిమియాల గ్రామంలో ఈనెల 30వతేదీనుండి ఫిబ్రవరి 2వతేదీ వరకు నాలుగురోజులు జరుగుతాయి.

ఇందులో జగిత్యాల డివిజనుకు సంబంధించిన ఉన్నతపాఠశాల విద్యార్థులు అప్పర్ ప్రైమరీస్కూల్ విద్యార్థులు మరియు యువజనసంఘం సభ్యులుపాల్గొనెదరు జనవరి 20లోగా శ్రీ పి. లక్ష్మణ్‌రావు, కార్యదర్శి ఆటలపోటీలు కొడిమ్యాల చిరునామాకు ఎంట్రీలు చేరవలెను. కొడిమ్యాలలో 22వ జనవరినాడు డ్రా తీస్తారు

రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి శ్రీ కోండయ్య గత 18 వ తేదీన నగరంలో మదుర బ్యాంక్ శాఖకు ప్రారంభోత్సవం చేసిన దృశ్యం

హృదయానికి హత్తుకునే రచనల ఆవశ్యకత

హైదరాబాద్, జనవరి 19

అనంద "నవ కాంతి" పండర్యంగా జీవితబీమా ఉద్యోగుల తెలుగు కవితా సమితి ఉద్యోగంలో జరిగిన కవి సమ్మేళనానికి శ్రీమతి నాయిని కృష్ణకుమారిముఖ్య అతిథిగా విచ్చేశారు

శ్రీమతి నాయిని కృష్ణకుమారి పాసంగిస్తూ "కవిత అనేది సూటిగా హృదయానికి హత్తుకునేట్లు నిర్మాణాత్మకంగా, పదార్థాత్మకంగా ఉండాలి అలా ఉన్నవాడు గతి, రీతి, దండక్కు వాటిని గురించి పట్టించుకొనక పద్యమైనా-వచనమైనా కవిత యైనా-భావగీతికయినా అందరిసుంది" అని అన్నారు

ఎక్కువగా పుస్తకాలను చదవటంఅనే సరళ పాటును కల్పించుకొంటేపదజాలమూ పూర్వకవులరీతి-అలంకారిక సామగ్రిలో మంచి పరిచయం ఉంటుంది. దానిని నేటి పరిస్థితులనుండి వినియ. వస్తు సేకరణ గావించి-సామాజికదృక్పథంతోసమన్వయ పరచి- హృదయ రంజకంగా వర్ణించగల్గినాడు నేటియువకవులుతాకూడాచక్కని కవిత భాషి పదుగురిని మెప్పించగలుగుతారని ఆమె అన్నారు.

శ్రీయుతులు సి ముకుందర్, టి పి ఆర్ హనుమంతరావు, ఎ. సత్యనారాయణ, ఎస్. నరసింహారావు డి. జానకీరావు ఎస్. ఆర్. ఎల్ శర్మ జి వి కృష్ణమూర్తి, ఎ. ఆర్. నాగేశ్వరరావు పి.సి. చలం, ఆర్. కోదేశ్వరరావు గారు కవితాగానం చేశారు సమితి ఉపాధ్యక్షుడు శ్రీ టి. జి. రావు (అసిస్టెంట్ డివిజనల్ మేనేజర్) అధ్యక్షత వహించిన ఈ సమావేశం శ్రీజి వి కృష్ణమూర్తి పరిగయ వాక్యాలతో పారంభమై శ్రీ ఆర్ పత్యకరరావు వందన సమర్పణతో ముగిసింది.

కేరళ పత్రికపై ఫిర్యాదు ఉపసంహరణ

కొచ్చిన్, జనవరి 19 (పి టి.ఐ)

జనవరి 6వతేదీనుండి వెలువడే దినపత్రిక "కేరళ కౌముది"పై కేరళ ప్రభుత్వం లోగడ దాఖలుచేసిన ఫిర్యాదు ఉపసంహరించడానికి ఎర్నాకులం జిల్లాసెషన్స్ జడ్జి విన్న అనుమతి ఇచ్చారు.

కరీంనగర్ జిలాలో స్వర్ణకార అడ్‌హాక్ కమిటీల ఏర్పాటు

కరీంనగర్, జనవరి 19

కరీంనగర్ జిల్లాలోని వివిధ తాలూకాలకు ఈ కిందివారితో స్వర్ణకార అడ్‌హాక్ కమిటీలను ఏర్పాటు చేసారు.

కరీంనగర్ పట్టణం

శ్రీయుతులు వర్గీకంటాచారత్నం (అధ్యక్షుడు) సంగల పానుమయ్య (కార్యదర్శి) కె. గోపాలస్వామి, పిల్లుమల నరసింహాచారి, రామోజు లక్ష్మణాచారి, కె డాంగి బ్రహ్మయ్య, కిట్టా విశ్వనాథం, పిల్లల రామచంద్రం.

కరీంనగర్ తాలూకా

శ్రీయుతులు రామోజు బ్రహ్మయ్య, కిట్టా రామస్వామి, టి హనుమాండు, ఎ. విశ్వనాథం, కె. సత్యనారాయణ కె రాజమోహనాచారి, పెందోట సుందరియ్య, పి. వెంకటాచారి.

సిరిసిల్లా తాలూకా

శ్రీయుతులు వి బాసరయ్య, తొప్పదండి కిష్టస్వామి, తొప్పదండి నర్సయ్య, తొప్పదండి రామచంద్రం, పి. నాగభూషణం, పి హనుమయ్య.

జగిత్యాల తాలూకా

శ్రీపాద హనుమాండు, టి. పురుషోత్తం టి. లక్ష్మీరాజం, టి. మీనయ్య, టి హనుమాండు, టి. లింగయ్య.

మెటుపల్లి తాలూకా

బాంపల్లి భూమయ్య, బాంపల్లి రంగయ్య వెల్లల అంజయ్య.

పెద్దపల్లి తాలూకా

ఎం. రాజనందాచారి, రంగు రాజ బ్రహ్మయ్య, రంగు శంకరయ్య, కందుకూరి దక్షిణామూర్తి, కె. లక్ష్మయ్యాచారి. ఎమ్. వీరబ్రహ్మం.

మంథని తాలూకా

బొజ్జారత్నయ్య, టి. శక్రపాణి, కదార్ల శంకరస్వామి.

హుజూరాబాద్ తాలూకా

బిడుపల్ల రామబ్రహ్మం, ఎస్ నందయ్య, ఎం. లక్ష్మీనర్సయ్య, ఎస్ రత్నయ్య, ఎం కేదారి, ఎం వెంకట నర్సయ్య, ఎం. నిరంజనాచారి, పెందోట రత్నయ్య.

చైనాకొత్తరాజ్యాంగానికి పార్లమెంటు ఆమోదం

ప్రధానిగా చౌఎన్‌లై కొనసాగింపు

పెకింగ్, జనవరి 19 (రాయిటర్)

చైనా పాలమెంటు (ప్రజా ప్రతినిధుల సభ) సమావేశం రహస్యంగా జరిగింది మూడేండ్లుగా జాప్యంఉన్న రక్షణమంత్రి పదవిని మెహాచియాన్-యుంగ్ ఎన్నికైనాడు

ఆయన వయసు 76వ పడ్డాలు ప్రజా సైనిక నాయకులలో ఆయన ప్రముఖులు. 1971లో దేశంను డి ప్రధానాయకుడు విమానంకూలిపోయి లిన్‌పియావో మరణించినప్పటినుండి రక్షణమంత్రి పదవి ఖాళీగావేకున్నది.

పెకింగ్ రేడియో ప్రసారంచేసిన అధికారపత్రికలన ఈ వివరాలను పేర్కొన్నది. ప్రధానిగా చౌఎన్‌లై కొనసాగుతారని ఆ ప్రకటన పేర్కొన్నది

1966 తర్వాత పరమపర్యాయంగా పార్లమెంటు తొలిసారిగా ఈనెల 14నుండి 17దాకా సమావేశమైనది ఈ సమావేశాలు చెర్మన్‌మావో పరోక్షంలో జరిగాయి. ఆయన రాజధానిలో లేరు

13మంది ఉప పదవులను పలువురు మంత్రులను ఈ సమావేశం నియమించినది

నవదీపిన నూతన రాజ్యాంగాన్ని ఈ సమావేశం ఆమోదించినది అయితేరాజ్యాధినేతగా లిలీపాంగ్ స్థానే ఎవరినైనా ఎన్నుకొనలేదని, తెలియచేస్తున్నారు ఆ పదవి ఖాళీగానే ఉన్నదని సూచించారు

వేములవాడ చేనేత సహకార సంఘం

వేములవాడ, జనవరి 19

ఇటీవల వేములవాడ చేనేత సహకార సంఘం ఎన్నికలు సహకార అధికారి శ్రీ డి సత్యంరావు అధ్యక్షతన జరిగినవి ఈ క్రింది సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు

శ్రీ వాగులలింగయ్య అధ్యక్షులు శ్రీ పులి రాజయ్య ఉపాధ్యక్షులు శ్రీ యెల్ల రాములు, కోశాధికారి శ్రీ కొండి లక్ష్మయ్య కార్యదర్శి శ్రీ రాంపెల్లి యిస్తారయ్య శ్రీ సుంకాల రాజయ్య, శ్రీ జక్కని అంజయ్య శ్రీ దిండిగండి భూమయ్య శ్రీ అలిశెట్టి రాజయ్య శ్రీ బిల్ల వెంకటరాజం శ్రీ పెంట రామయ్య సభ్యులు

గద్వాల సంస్థాన ఆస్థానకవి పోకూరి కాశీపతి అవధానిమృతి

హైదరాబాద్, జనవరి 19

గద్వాలసంస్థాన ఆస్థానకవి ఆశుకవి శిరోమణి శతావధాని మహాకవి శేషకవి సింహాధిరుదాంకితులు బ్రహ్మశ్రీ పోకూరి కాశీపత్యవధానులు ఇటీవల గుంటూరుజిల్లా మాచెర్లలో కాలధర్మం చెందారు మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు దామోదరం సంజీవయ్య పక్షపాతంచేత ఆయనపూర్వం మనసత్కారం పొందారు. మెదక్ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘనాయకులు విశ్వబ్రాహ్మణ యువజన సంఘ అధ్యక్షులు శ్రీ కె. వెంకటాచారి ప్రభృతులు ఆయన మృతిపట్ల సంతాపం తెలిపారు.

బలహీన వర్గాల అభివృద్ధికి సహాయక చర్యల అమలు

సాంఘిక సంక్షేమ దినోత్సవ సందర్భంగా కరీంనగర్ జిల్లాలో కార్యక్రమ నిర్వహణ

కరీంనగర్, జనవరి 19

సాంఘిక సంక్షేమ దినం సందర్భంగా రోజోజు జిలాలోని విద్యాలయాలలోమాదిరుగుడ పేర్కొన్న కార్యక్రమాలు అమలు జరిపారు

బలహీనవర్గాలకు అతి రాయితీ పితనములు, పింఛనులు ఎద్దులు, కూరగాయల సేంద్ర విత్తనములు సరఫరాకు చర్యలు గైకొన్నారు

బలహీనవర్గాలకు రాయితీ తయారీలో పరికరాల మరికంలో కరణ జరిగింది

సమాజ సర్వాంగీణ అభివృద్ధి పథకాలు పరిపూర్తిచేసారు

కరీంనగర్ మూడు హాస్టళ్లకు విద్యుదీకరణ హరిజన హాస్టల్ విద్యార్థులకు కూలుల నిమిత్తం పిండిలు దుస్తుల పంపిణీ చేసారు

గోదావరి ఖని, జమికుంటలలో ప్రత్యేక కేంద్రములు స్థాపించారు

పతి బాయిలో ఇంటి సర్వేయిన విద్యా కేంద్ర స్థాపనకు తర్కంలో గైకొన్నారు హరిజనులకు ఇండస్ట్రియల్ పట్టాల పంపిణీ జరిపారు.

ఎల్. ఎన్. గుప్తా కు సర్దార్ పటేల్ కాలేజీ జోహార్లు

(ఆంధ్రదూత పత్రికకు)

హైదరాబాదు, జనవరి 19

సర్దార్ పటేల్ కాలేజీ పాలకమండలి ఈనెల 18న సమావేశము పముఖ విద్యావేత్త శ్రీ ఎల్.ఎన్. గుప్త మృతికి ప్రగాఢ సంతాపం ప్రకటించారు

ఉస్మానియా గ్రాడ్యుయేట్ల సంఘం ద్వారా నిర్వహింపబడుతున్న విద్యాసంస్థలకు ఆయన చేసిన సేవాసహకారాలు గణనీయమైనవని ఆయన లేనిలోటు తీరలేదని దెర్మన్ తమ ప్రసంగంలో అన్నారు.

స్వర్గీయ ఎల్.ఎన్. గుప్త కుటుంబ సభ్యులకు తమ హార్దిక పామతూతి తెలుపుతూ దెర్మన్ ప్రతిపాదించిన తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు.

కరీంనగర్ ముదిరాజ్ సంఘం ఎన్నికలు

కరీంనగర్, జనవరి 19

కరీంనగరం పట్టణ ముదిరాజ్ సంఘం ఎన్నికలు శ్రీ మానెరామస్వామి ముదిరాజ్ అధ్యక్షతలో జరిగినవి. ఈ క్రిందివారు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

శ్రీ మానె లింగయ్య అధ్యక్షులు శ్రీ కుందారి నర్సయ్య ఉపాధ్యక్షులు శ్రీ పిట్టల లింగయ్య కార్యదర్శి శ్రీ పిట్టల లక్ష్మణ్ సహాయకార్యదర్శి శ్రీ పిట్టల లక్ష్మీనర్సు కోశాధికారి.

ప్రపంచంలో కెల్లా పెద్ద టెలిస్కోప్

మాస్కో, జనవరి 19

ప్రపంచంలోకెల్లా అతి పెద్ద టెలిస్కోపును నిర్మించే పని సోవియట్ యూనియనులో పూర్తి అయింది ఇరవై మీటర్ల వ్యాసం కలిగి 42 అడుగుల ఎత్తుండే అతి అద్భుతమైన ఈ టెలిస్కోపు వచ్చేనెలలో ఉపయోగానికి అందుబాటులోకి వస్తుందని అమర్చబడింది ఇది ప్రపంచంలోని అలాంటి దర్పణాలలో కెల్లా పెద్దది. ఈ టెలిస్కోపును గురించి "ఇజ్వెస్టియా" విలేకరి వి. ఇ కోస్టియిలా వ్రాసున్నారు.

ఈ కొత్త టెలిస్కోపు అమెరికను నిర్మించిన "పోలార్ మౌంటెన్ రేడియం" కంటే పగలిగే దూరంకంటె ఒకటన్నర రెట్లు ఎక్కువ దూరంలోని వస్తువులను చూపగలుగుతుంది దీనికున్న మహత్తర శక్తి సేకరణ శక్తితో విశ్వంలో యిప్పుడు చూడగలిగే దూరాలకు అవతల ఉండే పరిణామ క్రమాలను చూడగలుగుతుంది ప్రధానంగా సుదూరాలలో కదలాడుతూ ఉండే మాగ్నెటిక్ నక్షత్రాల నిర్మాణ మూపాన్ని, భౌతిక లక్షణాలను, రసాయనిక కార్యాలను పరిశీలించవచ్చు నక్షత్రాల చూప నిర్మాణాన్ని, పదార్థాన్ని గురించి అందులోని పరిణామ క్రమాలను గురించి పరిశీలించడానికి కావలసిన సమాచారం సేకరించడానికి, గహాల రసాయనికి కూర్పును, వాటి పురోగతులను, వాటి మనుగడుండే వాతావరణాన్ని పరిశీలించడానికి, భూమికి సుదూరంలోఉండేక్షితిజ గోళాల విక్షేప మార్గాల కొలతలు తీయడానికి యింకా అనేక యితర పనులకు యిది సహాయపడుతుంది.

యుద్ధానంతరకాలంలో దేశంలోని దృశ్యాదన పరిశ్రమ, యంత్ర పరిశ్రమ అభివృద్ధిలో సాధింపబడిన విజయాల ఫలితంగా, అనేక చిన్న రకం మధ్య రకం, పెద్ద రకం టెలిస్కోపులు నిర్మించడం సాధ్యమైంది. వాటిలో కెల్లా పెద్దది యూరప్ ఖండంలోని వాటిలో కెల్లా పెద్దది. అయితే ఈ టెలిస్కోపు 1960 లో క్రిమియాలోని ఎగోర్ పేదాలంలో నెలకొల్పబడింది. దాని కున్న దర్పణంవ్యాసం 2.6 మీటర్లు. అయినప్పటికీ అది అధునిక విజ్ఞాన శాస్త్రపు అవసరాలను తీర్చలేక పోతోంది. అందుచేత 6 మీటర్ల వ్యాసం గలిగివుండే దర్పణంతో ఎగోర్ భౌతిక శాస్త్ర పరిశోధనాలను నిర్మించాలని 14 సంవత్సరాల క్రితం నిర్ణయించారు. ది దాని ఫలితమే ప్రస్తుతం నిర్మాణమైన ఈ టెలిస్కోప్

అమ్మకం! అమ్మకం! అమ్మకం!

40% వరకు తగ్గింపు

చీరెలు; నూటింగులు; షర్టింగులు; సింథటిక్ మరియు డ్రెస్ మెటీరియల్స్‌పైన సరసమైన ధరలకు అభిస్తాయి.

ఒక పర్యాయం విచ్చేయండి!

అహమ్మదాబాద్ మిల్స్ క్లాత్ స్టోర్స్

పాత జైలుపీఠి, మార్కెట్‌రోడ్, సికింద్రాబాదు

ఫోను నెం: 76564

(B.A.P.)

పంచాయతీ సమితి కార్యాలయము, కల్వకుర్తి,

మహబూబ్‌నగర్ జిల్లా

వేలం ప్రకటన

కల్వకుర్తి పంచాయతీ సమితికి కేటాయించిన ఒక రిపిటిరేటరు (వివరములు క్రింద తెల్పబడినవి) 10-2-1975వ తేది మధ్యాహ్నం 12-00గంటలకు కార్యాలయంలో వేలం వేయబడునని మందుగూలంగా ప్రకటించడమైనది గడువొందినపాటాదారు పాట పెట్టంలో 50%ను వెంటనే చెల్లించాలి. మరియు మిగిలిన పెట్టాన్ని రెండు రోజులలోగా చెల్లించాలి. పాటదారులందరూ వేలంలో పాల్గొనేందుకు రు 10/-లను అరంతంలో డిపాజిట్ చేసుకొని ఈ పెకటనలో జాబితాలోని పేరుపట్టి పిలవబడుతున్నప్పుడు సమాధానమివ్వవలెను. ఏరోజైనా కార్యాలయపు వేళలో సంబంధిత సమితి కార్యాలయంలో తనిఖీ చేసుకోవచ్చును.

రిపిటిరేటర్ వివరము

1. తయారి	:	సర్ విల్ ఆస్టిన్ కిపిక్
2. సామర్థ్యం	:	7 మ. అ
3. నిర్వహణ విధానం	:	డ్యూయల్ అవరేటింగ్

ఎ కృష్ణమాచారి

బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్

పి ఎస్. కల్వకుర్తి

బి ఎం ఏ (అడ్వర్టైజింగ్) ప్రైవేట్ లిమిటెడ్ విషయంలో

మరియు

కంపెనీల 1956వ చట్టం విషయంలో

సెక్షన్ 485 (1) ప్రకారం

1974 డిసెంబరు 27వ తేదిన మధ్యాహ్నం 3.00 గంటలకు కర్నూలోర్ రోడ్, బాలానగర్, హైదరాబాదులో వద్ద సభకుమంచి ఏర్పాటుచేయబడి జరిగిన సమావేశంలో పై పేర్కొనబడిన అధికారణ సర్వసభ్య సమావేశంలో సరళ తెల్పిత తీర్మానము "సభ్యులు తమకు తామే స్వచ్ఛందంగా రద్దుచేసుకొనుటవల్ల మిమ్మరే బి ఎం.ఏ. (అడ్వర్టైజింగ్) ప్రైవేట్ లిమిటెడ్‌ను స్వచ్ఛందంగా మూసివేయుటకు తీర్మానింపబడెను మరియు కంపెనీ మూసివేత వ్యవహారాలు (మరియు మరియు కంపెనీ అనులగత సభ్యులను శ్రీ కె.ఎస్. పేతి మరియు శ్రీ ఎం. జి మోహనరావు పోటరీ లిక్విడేటర్లుగా నియమింపబడినారు. మరియు తుస్వచ్ఛంద మూసివేత నిమిత్తం నిర్ణయించిన ఏరోజైనా కార్యాలయపు వేళలో సంబంధిత సమితి కార్యాలయంలో తనిఖీ చేసుకోవచ్చును.

కె ఎస్ సేథి

చైర్మన్ అండ్ మేనేజింగ్

కె ఎస్ సేథి

ఎం జి మహాయ్

లిక్విడేటర్లు.

నర్సాపూర్ రోడ్,

బాలానగర్,

హైదరాబాదు.

ఆకాశవాణి

మంగళవారం

21-1-1975

హైదరాబాద్-ఎ

ప్రసారము 1

ఉ 6.00నందేమాతరం 6.02మంగళధ్వని, కార్యక్రమ వివరణ 6.10 భక్తి సంజని 6.40 సూక్తిమంజరి 6.45 పొలం పనులు 6.55 జాతీయ సమ్మేళనం 7.15 సంగీత శిక్షణ 7.30 సంగీత సుధ 7.40 పాంతియ వార్తలు 7.45వి తనిమ 8.20 పి ఎస్. శేషగిరిరావు, వయొలిన్ 9.00 సంస్కృతములో వార్తలు 9.05 వార్తలేతర 9.10 ప్రసార సమాప్తి.

ప్రసారము 2

మ 11.45 ఉన్నత పాఠశాలకు 12.04 బొంతలపల్లి ఎమ్ శివరాములు, నాదస్వరం 12.20 హిందీపాఠము 12.40 కార్మికుల కార్యక్రమము 1.10 చిత్రసీమ 1.25 వాద్య సంగీతం 1.30 వనితావాణి 1.55 వాతావరణసూచన 2.10 ఉన్నత పాఠశాలకు 2.30 ప్రసార సమాప్తి.

ప్రసారము 3

సా 5.30 బొంతలపల్లి ఎమ్. శివరామలు నాదస్వరం 6.06 ప్రాంతీయవార్తలు 6.16 ఇరులో వార్తలు 6.25 స్థానిక పత్రికలు 6.30 గ్రామసీమలు 6.55 మాటా మంతి 7.15 గ్రామస్తుల రేడియో గోష్ఠి 7.40 పిల్లల సమాచారం 7.46 సంచికా కార్యక్రమం 8.00 సాక్షి. వాణిక 8.30 బొంతలపల్లి ఎమ్. శివరాములు నాదస్వరం 8.45 సంగీత సుధ 9.15 వాద్య గోష్ఠి 9.45 విల్మ్ టూన్లు 10.00 మీ లలిత మీ పద్మ పియ గాత్రం 10.30 ప్రసార సమాప్తి

హైదరాబాద్-బి

ప్రసారము 1

ఉ 5.30 వందేమాతరం తుంగభద్ర వాణి కార్యక్రమ వివరణ 6.40 ఉత్తర అలతేరోజాం యువతాతి 7.05 లలిత సంగీతం 7.30 చిత్రసీమ 7.50 విద్యార్థి లోకం 8.10 కర్ణాటక సంగీతం 8.25 ఎల్లగాసే 9.00అమీర్‌ఖాన్ 9.30 ప్రసార సమాప్తి.

ప్రసారము 2

మ 1.45 వాద్య సంగీత 2.00 ఫిల్మ్‌గానే 2.20 ఫిల్మ్‌గానే 2.30 క్రీడలు హిందీ 3.05 పసాం సమాప్తి.

ప్రసారము 3

సా యువతులకు 5.30 హిందూస్థానీ సంగీతం 5.45 ఉర్దూ 6.10 రింగులు తెర 6.40 పశ్చోత్తరాలు ఉదాలు 6.50 ఫిల్మ్‌గానే 7.05 కథాలు సంగీతం 7.50 కిడాలోకం 8.05 ప్రసంగం(హిందీ) 8.15 రేడియా వార్తా ప్రసారం 8.25 వాద్య సంగీత 8.35 మరాఠీ సంగీత 9.00 అమీర్‌ఖాన్ 9.30 డ్రామా ఉర్దూలో కార్యక్రమం 10.30 ప్రసార సమాప్తి

కోరుట్లలో సంక్రాంతి కవి సమ్మేళనం

కరీంనగర్, జనవరి 19

మెటుపల్లి తాలూకా కోరుట్లలో ఈనెల 11వ తేదీన స్థానిక శ్రీ మార్కండేయ మందిరమున భారతీసాహిత్య సమితి ఆధ్వర్యమున సంక్రాంతి-కవి సమ్మేళనము నిర్వహింపబడినది. శ్రీ ఎక్కల్ దేవి లక్ష్మణ. అధ్యక్షత వహించారు. శ్రీయుతులు గణపతి రామచంద్రరావు అందె వెంకటరాజము, మామిండ్ల రామగౌడు, వాళం గుండేరావు రాగిచిన్నయ్య, శ్రీ గాడె శంకరయ్య, వారంభట్ల లక్ష్మీనారాయణశర్మ, ఎస్. కొండయ్య, బాసాలశౌరి. గజెల శివరాము, వి. చిన్నరాజన్న, బైరి నర్సయ్య, మామిడిపల్లి గంగారాజము, పి వెంటయ